# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 05, మార్చి 2024 16 పేజీలు




## అధికారులందరూ... సమన్వయంతో పనిచేయాలి

16 పేజీలో

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అధికారులందరు కూడా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ అన్నారు. సోమవారం జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులందరితో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి

- సమయం దగ్గరపడుతున్న కొద్దీ పెరుగుతున్న ఉత్కంఠ
- గాడ్‌ఫాదర్లు, అధిష్టానం చుట్టూ ప్రదక్షిణలు
- అభయ'హస్తం' ఎవరికి దక్కుతుందో..?
- కమలం కనికరించేది ఎవరూ..!
- వరంగల్‌పై ఉత్కంఠత
- బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థిగా మాలోతు కవిత..
- తమ ప్రయత్నాలు విరమించని ఆశావహులు

వివరాలు 2 లో..



# ఎదురుచూపు


**• ఎంపీ టికెట్ కోసం అశావహుల ఎదురుచూపు**

*వరంగల్, ప్రభాతవార్త :*

లోక్‌సభ ఎన్నికలు గడువు దగ్గరపడుతున్న కొద్దీ ఆశావహులకు టెన్షన్ పట్టుకుంది. అన్నీ పార్టీల్లోనూ టిక్కెట్ల కోసం అభ్యర్థులు ఆగమాగ మవుతున్నారు. చేసిదంతా చేశాం..ఇక అధిష్టానం దయ అని ఎదురు చూస్తున్నారు. బీఆర్ఎస్ టిక్కెట్ పక్కన పెడితే కాంగ్రెస్, బీజేపీ టికెట్ల ప్రకటనకు కోసం ఉత్కంఠ నెలకొంది. వరంగల్ టికెట్ అభయ'హస్తం' ఎవరికి దక్కుతుంది..?.. కమలం కనికరించేది ఎవరు అనేది అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది.

**కాంగ్రెస్ కసరత్తు ముమ్మరం..**

రాష్ట్రంలో అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్న అధికార పార్టీ కాంగ్రెస్.. ఆదిశగా కసరత్తు చేస్తుంది. ఇప్పటికే వరంగల్ ఎంపీ టికెట్ కోసం 42 మంది, మహబూబాబాద్ టికెట్ కోసం 48 మంది ఆశావహులు దర ఖాస్తు చేసుకున్నారు. వీరి నుంచి స్వీకరించిన దరఖాస్తులను వడపోస్తున్నారు. అలాగే ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసింది. అలాగే వరంగల్ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు నియోజక వర్గాల్లో ఐదు కాంగ్రెస్ విజయం సాధించింది. దీంతో మంచి ఊపు మీద ఉన్న కాంగ్రెస్.. ఎంపీ టికెట్ దక్కించుకుంటే ఎన్నికల్లో గెలిచినట్టేనని ఆశావహులు భావిస్తున్నారు. వరంగల్ కాంగ్రెస్ టికెట్ కోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న హరకోట్ల రవి, పలువురు పోలీసు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. అలాగే గత లోకసభ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన దొమ్మాటి సాంబయ్య, సర్వే సత్యనారాయణ, ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన సింగపురం ఇందిర, యువ నేతలు పెరు మాండ్ల రామ కృష్ణ, పరమ్ జ్యోతి, భారతి టికెట్ కోసం



- -కారు కాళీ
- -హస్తం వైపు కొందరు...
- కమలం వైపు మరికొందరు...?
- -నగర కార్పోరేషన్‌పై కొండా ఫోకస్
- -పరకాల,వర్ధన్నపేట,
- నర్సంపేట మున్సిపాలిటీలు హస్తగతం.?
- -బీటలు బారుతున్న బీఆర్ఎస్ పార్టీ

2 లో..

## ఓరుగల్లు గులాబీలో
# గుబులు..

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

లోకసభ ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు గులాబీ పార్టీ నుండి కారు దిగి అధికార కాంగ్రెస్ పార్టీ, కమలం పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి.లోకసభ ఎన్నికల వేళ గులాబీ బాస్‌కు సిట్టింగ్ బీఆర్ఎస్ ఎంపీలతో పాటు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ముఖ్య నేతలు,కార్పొరేషన్ మేయర్లు,కార్పొరేటర్లు, మున్సిపాలిటీ చైర్మన్లు, కౌన్సిలర్లతో పాటు టీఆర్ఎస్ ముఖ్య నేతలు అందరు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలో కొందరు,మరికొందరు కమలం పార్టీలో చేరుతుండడంతో కారు పార్టీ ఖాళీ అవుతుండడంతో గులాబీ పార్టీలో గుబులు మొదలైంది.అందులో భాగంగానే చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు,ఓరుగల్లు నగర ప్రస్తుత మేయర్ గుండు సుధారాణితో పాటు పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీల కౌన్సిలర్లతో పాటు ముఖ్య నేతలందరూ బీఆర్ఎస్‌ను వీడి సోమవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరో రెండు రోజుల్లో గులాబీ పార్టీ నేతలు కారు దిగి హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమవుతున్నారు.మరికొందరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు,కమలం పార్టీలో చేరుతున్నారన్న ప్రచారం జోరందుకుంది.వర్ధన్నపేట టీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ వరంగల్ లోకసభ స్థానాన్ని తనకు కేటాయిస్తే కమలం



## జాతరకు ఉచిత బస్సు ప్రయాణం
# కలిసొచ్చిందా...!



- -కాసుల వర్షం కురిపిస్తున్న హుండీల్లో భక్తుల కానుకలు
- -ఏ బస్సు చూసినా ఫుల్ ప్యాకింగ్‌లో మేడారానికి ప్రయాణం
- -భక్తులతో కిటకిటలాడుతున్న గద్దెలు, రోడ్ల ప్రాంతాలు
- -జంపన్నవాగులో తొలగించిన నల్లాలతో నీళ్ళు లేక భక్తుల ఇక్కట్లు

2 లో..

*మేడారం, ప్రభాతవార్త :*

## పర్వతగిరి మండలం మొత్యతండాలో...
# విషాదం

**విద్యుద్ఘాతంతో నలుగురు మృతి**



2 పేజీలో

*ప్రభాతవార్త, పర్వతగిరి*

ప్రమాదవ శాత్తు విద్యుద్ఘాతానికి గురై నలుగురు వ్యక్తులు మృతి చెందిన ఘటన వరంగల్

# ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి :

తమ గాడ్‌ఫాదర్లతో ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఏఐసీసీ ప్రతినిధులు రంగంలోకి దిగి అభ్యర్థుల ఎంపిక వేటలో ఉన్నట్లు సమాచారం. మహబూబాబాద్ టికెట్ కోసం ప్రధానంగా మాజీ కేంద్ర మంత్రి బలరామ్ నాయక్, సీనియర్ నాయకుడు బెల్లయ్యనాయక్‌తో పాటు మోహన్ లాల్, నాగరాజు తదితరులు టికెట్ రేసులో ఉన్నారు. వీరిలో టికెట్ ఎవరికి దక్కుతుందో చూడాలి.

**బీజేపీలో తర్జనభర్జన..**

వరంగల్, మహబూబాబాద్ బీజేపీ టికెట్ విషయంలో అధిష్టానం తర్జనభర్జనపడుతుందని తెలుస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో ఆరు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ వరంగల్, మహబూబాబాద్ ఎంపీ స్థానాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్స్‌లో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో దాదాపు 1.50లక్షల ఓటు సాధించింది. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, భూపాలపల్లి, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో భారీగా ఓట్లు పోలయ్యాయి. అలాగే మహబూబాబాద్‌లో ఓటు బ్యాంక్ పెద్దగా పెరగలేదే. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రధాని మోదీ ఇటీవల హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మాదిగ ఓటు బ్యాంక్‌ను ఎక్కువ శాతం కైవసం చేసుకునే దిశగా బీజేపీ పావులు కదుపుతుంది. అలాగే ప్రస్తుతం అయోధ్యలో రామమందిరం నిర్మాణం తర్వాత ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని ఈ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో మంద కృష్ణ మాదిగను వరంగల్ లోక్‌సభ ఎన్నికల బరిలోకి దించితే మాదిగల ఓట్లు తమకే పడుతాయన్న నమ్మకం బీజేపీ నేతలు ఉన్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న రిటైర్డ్ డీజీపీ కృష్ణప్రసాద్‌ను వరంగల్ ఎంపీ స్థానం నుంచి బరిలో దింపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అలాగే మహబూబాబాద్ నుంచి గతంలో పోటీ చేసి ఓడిపోయిన హుస్సేన్‌నాయక్, యాప సీతయ్య, కృష్ణవేణి నాయక్‌లు బరిలో ఉన్నట్లు తెలుస్తుంది. దీంతోపాటు ఇతర పార్టీల్లోని కీలకనేతలను బీజేపీలోకి చేర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అరూరు రమేష్, మహబూబాబాద్ స్థానం నుంచి బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారామ్‌నాయక్‌తో రహస్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్ వరంగల్ ఎంపీపై ఉత్కంఠత**

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో రెండు లోక్‌సభ స్థానాలు ఉండగా వరంగల్ నియోజకవర్గం ఎస్సీలకు, మానుకోట నియోజవర్గం ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఈరెండు స్థానాలను గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. వరంగల్ నుంచి పసునూరి దయాకర్, మానుకోట నుంచి మాలోతు కవిత విజయం సాధించింది. అయితే మానుకోటకు సిట్టింగ్ ఎంపీ కవిత పేరును సోమవారం అధిష్టానం ఖరారు చేసింది. వరంగల్ అభ్యర్థిపై ఇంకా క్లారిటీ రాలేదు. ఈ రెండు సిట్టింగ్ స్థానాలను కైవసం చేసుకునేందుకు అధిష్టానం ఇప్పటికే గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసినట్లు తెలిసింది.

# జాతరకు ఉచిత బస్సు ప్రయాణం కలిసొచ్చిందా..!

మొదటి పేజీ తరువాయి :

మేడారం, ప్రభాతవార్త :

ఈ మహాజాతరకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం కలిసొచ్చిందనే చెప్పవచ్చునని అంటున్నారు. మహాజాతరకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాల నుండి భక్తులు, పిల్లలు, బస్సుల్లో వచ్చారు. రూ.20లక్షలకు పైగా బస్సు ప్రయాణం చేసి ఉంటారు. జాతర ముగిసినప్పటికి మరొక వారం రోజులు తిరుగు పండుగ నడిచింది. దీనికి కూడా ఆర్టీసీ బస్సులు నడిచాయి. హన్మకొండ నేరుగా మేడారానికి బస్సులు





వేశారు. బస్సుల్లో ఫుల్ ప్యాక్ అయిన జనం మునుపెన్నడూ రాలేదు. ఇప్పటికి భక్తుల రాక కొనసాగుతుంది. మహాజాతరనే కాకుండా తిరుగు పండుగ అనంతరం కూడా మహిళలే ఎక్కువగా ఉచిత ప్రయాణం చేస్తున్నారు. అధికంగా మహిళలు రావడం దేవతలను సందర్శించుకుని కానుకలు వేస్తున్నారు. ఈ సారి ఉచిత బస్సు ప్రయాణం జాతరకు కలిసివచ్చిందని రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ జిల్లాల్లోని అనేకమంది భక్తులు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సర్వీసు బాగుందని ఎంతో దోహదపడిందని అనడం అభినందనీయమని అన్నారు. అంతేకాకుండా మహాజాతర ముగిసినప్పటికి తిరుగుపండుగ అనంతరం కూడా బస్సుల్లో మహిళలు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. ప్రయాణమే కాకుండా దేవతలను దర్శనం చేసుకున్న తరువాత హుండీల్లో కానుకలు అధికంగా వడుతున్నాయి. జాతర రద్దీ పెరిగినప్పటికి జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్ళిన భక్తులకు నల్లాలు లేకుండా తొలగించారు. జంపన్నవాగులో నీటి ప్రవాహం కూడా తగ్గింది. దీంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. కొద్దిపాటి నీళ్ళనే మీద చల్లుకుని బయట నుండి తెచ్చిన నీళ్ళతో స్నానాలు చేసి వస్తున్నారు. గద్దెల ప్రాంతమే కాకుండా రోడ్లన్ని కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గత జాతరలో మహాజాతర అనంతరం తిరుగు పండుగ వరకే వచ్చేది. కానీ ఈ సారి ఉచిత బస్సు ప్రయాణం వల్ల తిరుగు పండుగ అనంతరం కూడా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో రావడం విశేషంగా ఉంది. అధికారులు జాతర అనంతరం మేడారంవైపు కన్నెత్తి చూడకపోవడం నిర్లక్ష్య బాహకంగా అనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు త్రాగునీటి సౌకర్యం, జంపన్నవాగులో నల్లాలు ఏర్పాటు చేసి తాత్కాలిక సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# పర్వతగిరి మండలం మోత్యతండాలో విషాదం

ప్రభాతవార్త, పర్వతగిరి

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై నలుగురు వ్యక్తులు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మోత్యతండాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. నేడు దుర్గమ్మ పండుగ నేపథ్యంలో టెంట్ వేస్తుండగా ఆ టెంట్ ఇనుపరాడ్ విద్యుత్ వైర్లకు తగిలి మంటలు రావడంతో కట్టెతో కొట్టారు. ఈ క్రమంలో విద్యుత్ వైర్లు తెగిపడడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో దేవేందర్(32), రవి(30), సునీల్(35), జశ్వంత్(6) మృతిచెందారు. ఘటనా స్థలంలోనే దేందర్ మృతిచెందగా, మరో ముగ్గురిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి



మృతిచెందారు. పండుగ వేళ నలుగురు ప్రాణాలు కోల్పో వడంతో గ్రామంలో విషాదం అలుముకుంది. పండుగ ఏర్పా ట్లలో నిమగ్నమై వైర్లను గమనించ కుండా టెంట్ వేయడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని వరంగల్ రూరల్ డివిజినల్ ఇంజనీర్ భిక్షపతి తెలిపారు.





# మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

మల్హర్‌రావు, మార్చి 4, (ప్రభాతవార్త)



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్ల, మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభో త్సవాలకు విచ్చేస్తున్న సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..నేడు జరుగ బోయే మంత్రి శ్రీధర్‌బాబు కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ ఆరోగ్యకేంద్రం పరిసర ప్రాంతాలు చెత్తాచెదారంతో నిండి ఉండడాన్ని చూసి ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరు మార్చుకోవాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతనంగా నిర్మించిన తాసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి ప్రారంభోత్సవానికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, ఎంపిడిఒ శ్యాంసుందర్, తాసీల్దార్ రవికుమార్, ఆర్ఐ సరిత, పంచాయతీ రాజ్ ఏఈ అశోక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమం

(ప్రభాతవార్త)ప్రతినిధి-హన్మకొండ:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్, వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన చెందిన ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం 207 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమం

(ప్రభాతవార్త)ప్రతినిధి-హన్మకొండ:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్య క్రమాన్ని సోమవారం నిర్వ హించారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్, వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన చెందిన ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం 207 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు గులాబీలో గుబులు..

మొదటి పేజీ తరువాయి :

పార్టీలో చేరుతానని బిజెపి అగ్రనేతలతో సంప్రదింపులు జరిపి హామీ తీసుకున్నట్లు తెలుస్తోంది.ఓరుగల్లు నగర మేయర్ గుండు సుధారాణి,మంత్రి పొంగులేటితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.పరకాల మున్సిపాలిటీ చైర్మన్‌తో సహ కౌన్సిలర్లు,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు.అదే బాటలో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత డీసీసీబీ చైర్మన్ ఎం.రవీందర్ రావుతో పాటు మరికొందరూ బిఆర్ఎస్ ముఖ్య నేతలు కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమయ్యారు.ఇదే బాటలో నర్సంపేట మున్సిపాలిటీ సైతం హస్తగతం కానున్నట్లు తెలుస్తోంది.ఎంపి ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ నేతలు గులాబీ బాస్ మాజీ సీఎం కేసీఆర్‌కు వరుస షాక్‌లు ఇస్తుండడంతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా కారు పార్టీలో కలవరం మొదలైంది.ముందు ముందు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే

# విద్యార్థులపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్

నెల్లికుదురు,మార్చి 4, ప్రభాతవార్త

విద్యార్థుల ఉజ్వల భవిషత్‌ను తీర్చిదిద్దాల్సిన బాద్యత తల్లితండ్రులకంటే ఉపాధ్యాయులపై ఎక్కవ ఉంటుందని,విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధవహించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అన్నారు.సోమవారం మండలంలోని పార్వతమ్మగూడెం ప్రభుత్వ పాఠశాల యుపిఎస్‌లో దాతల సహాకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులతోపాటు పాఠశాల ప్రాంగణంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రా రంభించారు.అనంతరం పాఠశాల ఎచ్ఎం ఎచ్ నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....తాను చిన్నతనంలో ఎంతో కష్టించి చదువుకున్నామనని,తనలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి నన్ను ముందుకు నడిపించింది నా గురువులే అన్నారు.మారుమూల ప్రాంతమైనప్పటికి డిజిటల్ తరగతులతో కూడిన విద్యను చిన్నారులకు పార్వతమ్మగూడెం పాఠశాలలో అందించేలా కృషిచేస్తున్న పాఠశాల ఎచ్ఎంతోపాటు ఉపాధ్యాయులను అభినందిస్తున్నామన్నారు.విద్యార్థుల మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషిచేస్తుందని,మొదటగా పాఠశాలకు కాంపౌండ్ గోడ



నిర్మాణంకు నిధులు మంజూరి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,ఎంపిడిఓ బాలరాజ్,ఎంపిటీసి పెరుమాండ్ల గుట్టయ్య,నాయకులు ఎదెళ్ళ యాదవరెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,మట్ట సురేష్‌రెడ్డి,గంగిడి ఎల్లారెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిద గ్రామాల నాయ కులు,కార్యకర్తలు,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నర్సింహులపేట,మార్చి 4, ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాద్యతని రాష్ట్ర పరిశీలకు శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి తిరుగుతూ పోలియో చుక్కలు వేయించుకున్నారో లేదా అని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....మనం ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతతోపాటు ఆరోగ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యుటి డిఎంఅండ్ఎచ్ఓ మురళిధర్,డాక్టర్ చైతన్య,సిఎచ్ఓ బాలాజీతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు,మార్చి 04,ప్రభాతవార్త




ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడివో ఎస్ కే సిలార్ సాహెబ్ తెలిపారు.సోమవారం స్థానికి మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజాపాలన కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు ఇచ్చిన వారు తప్పుగా నమోదు అయి ఉంటే రశీదు,ఆధార్‌కార్డు,రేషన్ కార్డు తీసుకొని మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి సరి చేసుకోవాలని మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో గౌస్,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

చిన్నగూడూరు,మార్చి 4,ప్రభాతవార్త



విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెపొందించుకోవాలని సైకాలజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో స్పెషల్ ఆఫిసర్ లలిత అధ్యక్షతన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సహకారంతో జరిగిన ప్రేరణ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, ఉపాద్యాయురాలు రాజమణి, సుజాత, సరోజ, శారధ, శ్రీవాణి, సునితాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహాకారంతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

నర్సింహులపేట,మార్చి 4, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ డాక్టర్ రామచందర్‌నాయక్ సహాకారంతో మండల కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పిఎస్‌సిఎస్ డైరెక్టర్ పోలెపల్లి రజినికాంత్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీని గ్రామపార్టీ అధ్యక్షులు రామకృష్ణ,సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీలో రజినికాంత్‌రెడ్డి,రమేష్,రేఖ అనీల్,దోమల యాదగిరి,యాకయ్య,గుండాల బిక్షం,గౌని యాదగిరిని ఎన్నుకున్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం

తొర్రూరు,మార్చి 04,ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశసి ్వని రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో నూతన సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం సమావేశంలో మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపేడుతామని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని ఇప్పటికే 4 గ్యారెంటీలను అమలు చేసామని తెలిపారు.ఎన్నికలో ్ల ఇచ్చిన హామీలను అమలు చేయడానికి తమ ప్రభుత్వం వంద శాతం కట్టుబడి ఉందన్నారు.పథకాలు పేదలకు సులువుగా చేరేలా విధివిధానాలు ప్రభుత్వం రూపొం దించిదన్నారు.ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రేస్ నాయకులు చెవిటి సధాకర్,సోమ రాజశేఖ ర్,ఎంపీటీసీ ీ ,అధికారులు,మండల నాయకులు,గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ మహిళాసభకు తరలిరండి

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త



ఈనెల 10న జిల్లా కేంద్రంలో టిపిటిఎఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సుకు పద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు సోమ రవి కోరారు. ఈమేరకు సోమవారం స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ దేశంలో బాలికల విద్యకు బాటలు పరచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ సందర్భంగా ఈ మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ఉపాధ్యాయ లోకం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ హెచ్ఎం చీర భిక్షపతితో పాటు మహబూబలి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నర్సింహులపేట,మార్చి 4, ప్రభాతవార్త



మండలంలోని ఆకేరువాగు ప్రాంతాల నుండి ఏలాంటి అనుమతులు లేకుండా నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్‌చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ....ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏలాంటి అనుమతులు లేకుండా మండలంలోని ఆకేరువాగు ప్రాంతమైన బొజ్జన్నపేట గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లు,కౌంసల్యాదేవి పల్లికి చెందిన ఒక్కటి,నెల్లికుదురుకు చెందిన ఒక్క ట్రాక్టర్ పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్‌చేయడంతోపాటు కేసునమోదు చేసినట్లు తెలిపారు.

## అగ్నిప్రమాదంలో పూరిగెడిసె దగ్ధం

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలోని భూపతిపేట శివారు కొత్తపెల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన పత్రి వెంకటయ్య పూరి గుడిసె సోమవారం దగ్ధమైంది. వెంకటయ్య కుటుంబ సభ్యులంతా కూలీ పనుల కోసం వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో పూరిగుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న వస్తువులు, బియ్యం కాలిపోయాయి. ఉదయం 11 గంటల సమయంలో గుడిసెలో నుండి పొగలు రావడంలో చుట్టు పక్కల వారు అక్కడికి చేరుకునే లోగానే గుడిసె పూర్తిగా దగ్ధమైనట్లు తెలిసింది. కట్టు బట్టలతో మిగిలిన వెంకటయ్య కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు వెంకటయ్యను కలిసి రూ.2 వేలు ఆర్థికసాయమందించారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.



# నేడు మండలంలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**-కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి పిలుపు**



మల్హర్‌రావు, మార్చి 4, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం మండలంలో పర్యటించనున్నట్లు ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సారిగా మండలంలో పర్యటనకు విచ్చేస్తున్న మంత్రికి భారీ ఎత్తున స్వాగతం పలకాలని కాంగ్రెస్ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలకేంద్రమైన తాడిచర్లలో నూతనంగా 65లక్షల వ్యయంతో నిర్మించిన తాసీల్దార్ కార్యాలయాన్ని, మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూరిభా వసతి గృహంలో మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన అదనపు తరగతి గదులను ప్రారంభిస్తారని అదేవిధంగా తాడిచర్ల, మల్లారం గ్రామాలలో 30లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఆరోగ్య సబ్‌సెంటర్‌లకు, 15లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వైద్యాధికారి వసతి గృహంనకు, 25లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రంధాలయ భవనానికి, 40లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మోటార్రే కల్వర్టు నిర్మాణానికి, కాపురం భూనిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలో నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించిన వివిధ భవనాలు, 60లక్షల వ్యయంతో విద్యుత్ ఆధునీకరణ పనులను ప్రారంభిస్తారని ఎంపిపి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాడిచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు, మాజీ ఎంపిటీసీ సభ్యులు తిర్రి సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి రాజు గౌడ్, పేరాల వెంకటేశ్వర రావు, పేరాల మురళీధర్ రావు, మల్కా సూర్య ప్రకాష్ రావు, మేడగోని చంద్రమౌళి గౌడ్, గుంటుకు తిరుపతి, అడవాల మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు రిటైర్డ్ జడ్జీ

కాళేశ్వరం, మార్చి 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని సోమవారం హైకోర్టు రిటైర్డ్ జడ్జీ పిఎస్ నారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా వారికి దేవస్థాన అర్చకులు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారిని స్వామివారి శేషవస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అర్చకులు ఫనీంద్ర శర్మ, పండితులు వైకుంఠ పాండేలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలి

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో ఈనెల 8న నిర్వహించే పెద్దపల్లి జిల్లా స్థాయి ఎమ్మార్పీఎస్ సమావేశ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిధిగా హాజరుకానున్నారని చిరంజీవి మాదిగ తెలిపారు. మాదిగలు ఎదుర్కోంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గానికై మంద కృష్ణ మాదిగ దిశా నిర్దేశం చేస్తారని వెల్లడించారు. కావున కాటారం మండలం లోని ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహాముత్తారం, మార్చి 4, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి, నిమ్మగూడెం, యత్నారం, సింగంపల్లి నాలుగు గ్రామాలకు నేటి నుండి వారం రోజుల పాటు విద్యుత్ సరఫరాల అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు, మహాముత్తారం సబ్ ఇంజనీర్ ఒర్రె కొమురయ్య సోమవారం ప్రకటనలో వెల్లడించారు. యామన్‌పల్లి ఫీడర్‌లో కొత్త లైను పనులు, మిడిల్ ఫోల్ పనులు, కొత్త తీగ మార్చుట పనుల గూర్చి ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని తెలిపారు. సాయంత్రం 4గంటల నుండి యాదావిధిగా 3ఫేస్ విద్యుత్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కోటగుళ్లకు రూ.40వేలతో వంట పాత్రల బహుకరణ

గణపురం, మార్చి 4, ప్రభాతవార్త



మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటట గుళ్లకు భూపాలపల్లికి చెందిన సింగరేణి ఉద్యోగి తిప్పర్తి లత-భాస్కర్ రెడ్డి దంపతులు రూ.40వేలతో వంట పాత్రలను బహుకరించారు. ఈసందర్భంగా భాస్కర్ రెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు గంగాధర్ వారికి అశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి వంట పాత్రలు బహుకరించిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## కొమ్ము రంజిత్ కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థిక సహాయం

నెక్కొండ, మార్చి 4, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామానికి చెందిన కొమ్ము మంగమ్మ, యాకయ్య దంపతులకు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. కూతుర్లుకు వివాహం కాగా కుమారుడు రంజిత్‌కు వివాహం కావలసి ఉంది. కుమారుడు కొమ్ము రంజిత్ ఇటీవల గూడూరు సమీపంలో జరిగిన ప్రమాదంలో మరణించాడు. కాగా వారి కుటుంబానికి 2011-2012 పదవతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అందరు కలిసి 30వేల రూపాయల ఆర్థిక సహాయన్ని వారి తల్లిదండ్రులకు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వంట సామాగ్రి అందజేసిన మానేం మహేష్

కాళేశ్వరం, మార్చి 4, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన సుంకరి రాజయ్య కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ పల్గుల గ్రామశాఖ అధ్యక్షులు మానేం మహేష్ బాధిత కుటుంబానికి 50కేజీల బియ్యంతో పాటు వంట సరుకులను అందజేశారు. సింగిల్ విండో డైరెక్టర్ వడ్లకొండ సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఒద్ది చంద్రయ్య, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు శంకర్, మచ్చ రాజయ్య, మచ్చ కిష్టయ్య, మంద సురేష్, మానేం సాగర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపిఓ

**-వంద రోజులు వినియోగించుకోవాలి**

**-ఉపాధి హామీ ఏపిఓ గిరి హరీష్**

మల్హర్‌రావు, మార్చి 4, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచా యతీ పరిధిలోని పెంజె రువులో ఫీష్ బ్రీడింగ్ పనులను సోమవారం ఏపిఓ గిరి హరీష్ పరిశీలించారు. ఈసందర్భంగా ఏపిఓ మాట్లాడుతూ..ఫిష్ బ్రీడింగ్ పనులు చేయడం వలన చేపల పెంపకంకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా మండలంలోని జాబ్‌కార్డు లబ్దిదారులు అందరూ 100రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కాల్వ సుమలత, మేడగాని రాజయ్య, మేట్లు సదయ్య, కూలీలు అందరూ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలి

**-ఎంపిపి రాణిబాయి-రామారావు**

కాళేశ్వరం(మహదేవపూర్), మార్చి 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల సేవా కేంద్రాన్ని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి రాణిబాయి-రామారావు ప్రారంభించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన ఆరు గ్యారంటీల అమలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సేవా కేంద్రం ప్రారంభించామని ఎంపిపి ప్రకటనలో తెలిపారు. మహదేవపూర్ మండల ప్రజలకు ఇందిరమ్మ పాలన, ఆరు గ్యారంటీలలోని సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వ అధికారులు, ఎంపిటీసీలు, స్వచ్ఛంద సంస్థలు, కార్యకర్తలు కృషి చేయ్యాలని, ప్రజాపాలన గ్రామసభ రోజు గ్రామంలో లేని వారు, వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు దరఖాస్తు చేసుకోవాలని, ప్రజాపాలన దరఖాస్తులో తప్పులను సరిచేసి నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు సేవా కేంద్రం ఏర్పాటు చేశామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కోరారు. కార్యక్రమంలో ఎంపిటీసీ ఆకుతోట సుధాకర్, ఎంపిఓ ప్రసాద్, కార్యాలయ సూపరిండెంట్ శ్రీధర్, సిబ్బంది అరుణ్ కుమార్, శ్రీహరి, శ్రీకాంత్, కార్యదర్శులు రాజ్ కుమార్, మంజూరు అహ్మద్, అంజలి, రాజు, సతీష్, రమేష్, దామోదర్, అటెండర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీధుల్లో ప్రవహిస్తున్న మురుగు నీరు...!

పరకాల- ప్రభాతవార్త: పరకాల పురపాలక సంఘం పరిధిలోని పాత ఎంఎస్ గోదాం కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యస్థంగా తయారై గత కొన్ని నెలలుగా మురుగు నీరు వీధుల్లో పారుతున్న పట్టించుకునే వారు లేక కాలనీ వాసులు పరేషాన్ అవుతున్నారు. వీధుల్లో దుర్గంధం వెదజల్లుతూ, ముక్కు, మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని, దోమల బెడద ఎక్కువై అల్లాడుతున్నామని, అంతేకాక పక్కనే ఉన్న ఇళ్లలోకి మురుగు నీరు వెళ్తుండడంతో అధికారులు ఎన్నిసార్లు చెప్పినాన



పట్టించుకున్న పాపానపోలేదని, మురుగునీరు, దోమల వల్ల విషజ్వరాల భారిన పడుతున్నామని వాపోతున్నారు. మురికి నీరు రోడ్డుపై ప్రవహి స్తుండడంతో కాల్వ ఏదో రోడ్డు ఏదో తెలియకుండా పోయిందని, పిల్లలు వృద్దులు బయటికి వెళ్లాలంటేనే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీలోని మురికి కాలువలు శుభ్రం చేసి, నీరు ప్రవహించే విధంగా మోరి కట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కంకర వేశారు.... తారు మరిచారు

పరకాల- ప్రభాతవార్త



పరకాల మండలంలోని నాగారం నుంచి వెంకటాపురం మీదుగా హైబోత్‌పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిధులు గతేడాది మంజూరయ్యాయి. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన గుత్తేదారు పనులు మధ్యలోనే అసంపూర్తిగా వదిలేశాడు. రోడ్డుపై కంకర వేసి ఏడాదిగా వదిలేశాడు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వెంకటాపురం హైబోత్‌పల్లి గ్రామాల నుంచి నిత్యం పాఠశాలకు, వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లే గ్రామస్తులు అష్టకష్టాలు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రయాణ కష్టాలు తీరుతాయనుకుంటే పనులు పూర్తికాక ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోతున్నారు. కంకర వేసి రోడ్డుపై నిత్యం వాహనాలు అదుపుతప్పి వాహనదారులు కింద పడాల్సి వస్తుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు పక్కా

### -ఎంపీటీసీ యశోద రాజేశ్వర్ రావు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో గోపాల్ పూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోయినపల్లి యశోద రాజేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా గోపాల్ పూర్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ఎంపీ తెలంగాణ ఉద్యమ నాయకుడు విద్యావేత్త బోయినపల్లి వినోద్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటించగా కెప్టెన్ లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆశీస్సులతో కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తారని, ఓటర్ మహాశయులు బీఆర్ఎస్ పార్టీ వైపు ఉందని ఈ సందర్భంగా అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బోయినిపల్లి వినోద్‌కుమార్ గెలుపు పక్కా అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోయినపల్లి లింగారావు, తక్కల్లపల్లి స్వామిరావు, బత్తిని సారయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రబాల్‌బ్యాట్మెంటన్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన యంగ్ స్టార్ జట్టు

ప్రభాతవార్త- సుబేదారి: ఆదివారం నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో బుల్లికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రబాల్ బ్యాడ్మిటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ ఇన్విటేషన్ టోర్నమెంట్లో వరంగల్ జిల్లా యంగ్ స్టార్ జట్టు ప్రథమ స్థానంలో ఏకశిల ఫైల్స్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ రోజు జరిగిన బహుతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ అశోక్‌కుమార్‌నాయక్ పాల్గొని పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తమవంతు సహాయ



సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రటరి బి. వీరన్న, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్‌రావు, జనరల్ సెక్రటరీ ఈశ్వర్‌కుమార్‌తో పాటు బొల్లికొండ గ్రామ అసోసియేషన్ సభ్యులు, గ్రామ యువత క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్స్‌కు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



ఎన్నో యేండ్ల నుంచి దళిత క్రిస్టియన్ సమాజానికి అందరికి అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో పలుపంచుకుంటూ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం సేవ చేస్తున్న సెయింట్ పాల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సునీత ఆనంద్ కుమార్‌కి మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, పేదల డాక్టర్‌గా వరంగల్ జిల్లాకు సుపరిచితులు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లా ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు నిరంతరం సేవ చేస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామ్మకృష్ణకి వీరిలో ఎవరికైన ఒకరికి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలిందిగా టీపీసీసీ మరియు ఏఐసీసీ పెద్దలను ఈ ప్రెస్ మీట్ ద్వారా కోరడం జరిగింది. అందులో భాగంగా సునీత ఆనంద్ కుమార్‌కి లేదా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకి అయినా టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవ డాక్టర్ డీ ఐసక్ అధ్యక్షులుబిషప్ జాన్, మార్కెండేయ్ చైర్మన్ రెవ డాక్టర్ ఎం జోసెఫ్, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మానుయేల్, ఆర్గనేసింగ్ సెక్రెటరీ టీ ప్రసంగిప్పున్న జాయింట్ సెక్రెటరీ లాజరస్ ఈసీ మెంబర్ పాస్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమం

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్య క్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్, వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి దరఖా స్తులను స్వీకరించారు.



జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన చెందిన ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం 207 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## మాల మహానాడు యూత్ అధ్యక్షుడిగా అనిల్

హసన్ పర్తి ప్రభాతవార్త:



హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన గరిగే అనిల్ గ్రేటర్ వరంగల్ మాల మహానాడు యూత్ అధ్యక్షుడిగా నియమించినట్లు గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షుడు అంకేశ్వరి తెలిపాడు. జాతీయ అధ్యక్షుడు పెళ్లి సుధాకర్ ఆదేశాల మేరకు గరిగే అనిల్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సమకరించిన జాతీయ ఉపాధ్యక్షుడు మన్నే బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దావ రవి, హసన్ పర్తి మండల మాల మహానాడు అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్, సింగారం రవి, ప్రసాద్, గరిగే శ్రీనివాస్ తదితరులకు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

## మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని దామెర గ్రామానికి చెందిన వ్యక్తి రైతు మిత్ర పురుషుల పొదుపు సంఘం దామెర సంఘంలో సభ్యుడిగా కొనసాగుతూ మరణించిన కొత్తకొండ అశోక్‌వర్ధన్ నామినికి సామూహిక బీమా క్లైములు 60 వేలు, అభయ నిధి విపత్యాయం రూ.10వేలు, మొతనం రూ.70వేలు సంఘ అధ్యక్షులు గొర్రె శ్రీనివాస్, సమితి అధ్యక్షులు దేవకారి కిష్టయ్య ఆధ్వర్యంలో పూర్తి డబ్బు చెక్‌ను అందించారు. అధ్యక్షులు డైరెక్టర్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గొర్రె శ్రీనివాస్, సమితి ఘనకులు పోలు పున్నం చందర్, సంఘ ఘణకులు గొర్రె అశోక్, సంఘ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



ముల్కనూర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఆదివారం అలిగిరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ముల్కనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1981 విద్యా సంవత్సరం సంబంధించిన పదో తరగతి విద్యార్థులు వారి విద్యాభ్యాస సమయంలో తరగతి గదిలో చేసిన చిలిపి అల్లర్లను వారి బోధించిన ఉపాధ్యాయులకు, స్నేహితులకు గుర్తు చేసుకుని ఆనందించారు. ఈ కార్యక్రమంలో గన్ను కృష్ణమూర్తి, కాసుగోని శ్రీనివాస్, కాసుగోని రవీందర్, అన్నవరపు కిరణ్‌కుమార్, మాడుగుల పోశయ్య, మాడుగుల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని గోపాల్పూర్‌కు చెందిన వ్యాపారవేత్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోడాటి ప్రభాకర్‌రావు (కేపీఆర్) బీసీ సంక్షేమ శాఖ మంత్రి, రోడ్డు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి హైదరాబాదులోని తన నివాసంలో వివిధ అంశాలపై చర్చించి కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ జెండా కప్పుకొని తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు వివిధ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయినపల్లి రత్నాకర్‌రావు, ఎంసిఆర్‌బి బ్యాంకు డైరెక్టర్ కరే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## తొలి మహిళా ప్రాజెక్టు అధికారిణి హోదాలో గిరిజనుల వినతులు స్వీకరణ

**ఏటూర్‌నాగారం, మార్చి 4, ప్రభాతవార్త:** స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో తొలి మహిళా ప్రాజెక్టు అధికారిణి హోదాలో చిత్రా మిశ్రా ఐఏఎస్ గిరిజనుల నుండి వినతులను స్వీకరించారు. ఏటూర్‌నాగారం ఐటిడిఏ చరిత్రలో రెగ్యులర్ ప్రాజెక్టు అధికారిణిగా మహిళా ఐఏఎస్ అధికారిణి పీవో హోదాలో చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించడం ఇదే తొలిసారి. చిత్రా మిశ్రా పీవోగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వివిధ శాఖల అధికారులను ఆయా శాఖల సమగ్ర నివేధికలతో గిరిజన దర్బార్‌కు హాజరు కావాలని ఆదేశించారు. గిరిజన దర్బార్‌లో వివిధ గ్రామాల నుండి సోమవారం వివిధ గ్రామాల గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని పీవోకు వినతిపత్రాలు అందజేశారు. ఏటూర్‌నాగారం మండలం బూటారం గ్రామానికి చెందిన యాలం శ్యామ్ కుమార్ తనకు ఏటూర్‌నాగారం ప్రభుత్వ వైద్యశాలలో ఎక్స రే విభాగంలో ఉద్యోగం ఇప్పించాలని, మంగపేట మండలం, రే గులగూడెం గ్రామస్థులు గిరి వికాసం బోర్లు మంజూరు చేయాలంటూ, మంగపేట మండలం దమ్మపక్క పేట గ్రామానికి చెందిన కొమరం రాంమ్మూర్తి మా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ, గోవిందరావుపేట మండలం పస్ర గ్రామానికి చెందిన ముద్ద బోయిన రవి ఐటిడిఏ ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాలతో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించాలని, ఏటూర్‌నాగారం మండలం, ఆకులవారి ఘన్‌పూర్ గ్రామానికి చెందిన బాసాని శేఖర్ ఏటూర్‌నాగారం పరిధిలోని ల్యాండ్ సర్వేయర్‌గా పనులు ఇప్పించాలని, ఏటూర్‌నాగారం మండలం అల్లంవారి ఘన్‌పూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య ములుగు గట్టమ్మ దేవాలయంలో నాయకపోడు కులస్థులు పూజలు నిర్వహిస్తున్నారు కాని, మృదిరాజు కులస్థులు మేము పూజలు నిర్వహిస్తామని గొడవలు చేస్తున్నందున వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు వినతి పత్రాలు అందజేశారు. తదితర గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు వినతిప్రతాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ డిడి పోచం, ఏవో టివిఆర్ దామోదర్‌స్వామి, ఎస్‌వో రాజ్ కుమార్, జిసిసి డిఎం ప్రతాప్‌రెడ్డి, డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో డా. క్రాంతి కుమార్, మేనేజర్ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## Iవ తరగతి ప్రవేశంలో దరఖాస్తుల స్వీకరణ


**ఏటూర్‌నాగారం, మార్చి 4, ప్రభాతవార్త:** ఐటిడిఏ పరిధిలోగల ములుగు మరియు జయశంకరన భూపాలపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి హైదరాబాదులోని పబ్లిక్ పాఠశాలలైన భేగంపేట మరియు రామాంతపూర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 1వతరగతి ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు పీవో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో ఆరుగురు విద్యార్థులు భూపాలపల్లి జిల్లాలో 6 విద్యార్థులు, ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురులను లక్కీడీప్ ద్వారా ఎంపిక చేయను న్నట్లు తెలిపారు. ఒక కుటుంబం నుండి ఒకరిని మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి మరియు అర్హత కలిగిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు గిరిజినాభివృద్ధి అ ధికారి ఐటిడిఏ ఏటూర్‌నాగారం, ములుగు గారి కార్యాలయంలో 11-।3-2024 న సాయంత్రం 5. గంటలలోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. దరఖాస్తు ఫారాలు ఐటిడిఏ ఏటూర్‌నాగారం మరియు ములుగు కార్యాలయంలో లభిస్తాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆధాయం పట్టణ వాసులకు రూ. 2 లక్షలు, ప్రాంతీయ ప్రాంతాల వారికి రూ. 1. 50 వేలు మించరాదని, 2023- 24 ఆర్థిక సంవత్సర ధృవీకరణ పత్రాలు సంబంధిత తహసీల్దార్‌చే మీసేవా ద్వారా జారీ చేసినవై ఉండాలని సూచించారు. విద్యార్థుల కుల, నివాస ధృవీకరణ పత్రాలు తహసీల్దార్‌చే జారీ చేసినవై ఉండాలన్నారు. విద్యార్థులు 1-6-2017 నుండి 31-5-2018 లోపు జన్మించిన వారై ఉండాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులతో పాటు 3 పాస్‌ఫోర్టు సైజ్ ఫోటోలు, ఆధాయ, కుల, నివాస, జనన ధృవీకరణ పత్రాల కాపీలు గెస్టెడ్ అధికారిచే అసిస్టెడ్ చేసి జత పరాచాలని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడవని ప్రకటనలో పేర్కొన్నారు.

## మేడారం హుండీలో మరొక కలకలం

**-నా భర్త బెట్టింగ్‌లు మానాలి .. మా అక్క కుమారుడికి ఐఐటీ సీటు రావాలి -మేడారం హుండీలో ప్రత్యక్షమైన ఓ భక్తురాలి చీటి**

**-ఆశ్చర్యంలో అధికారులు, పూజారులు**

**మేడారం, ప్రభాతవార్త :** మేడారం హుండీల లెక్కింపులో మరొక కలకలం రేపింది. కోట్లాది మంది భక్తులు తాము కోరిన కోరికలను తీర్చాలని దేవతలను కోరి హుండీల్లో మొక్కుల రూపంలో కానుకలు, బంగారం, బియ్యం, పసుపు, కుంకుమలు, ఇంకా ఇతర వస్తువులు వదులుతారని విన్నాం. కానీ లక్షలాది మంది భక్తుల్లో ఓ మహిళా భక్తురాలు దేవతలను ఓ విచిత్ర కోరిక కోరింది. భక్తుల రద్దీలో ఓ చీటిపై రాసి హుండీలో వదిలింది. హన్మకొండలోని టీటీడీ కళ్యాణమండపంలో నాలుగు రోజులుగా హుండీలలో కానుకల లెక్కింపు జరుగుతుంది. ఎరుపురంగు కాగితంపై ఈ విధంగా రాసింది. నా భర్త బెట్టింగ్ మాని వేయాలి, మా అక్క కుమారుడు ఐఐటీలో ర్యాంకు సాధించాలి సీటు రావాలని కోరింది. ఈ రెండు కోరికలను మన్నించి దీవిస్తే మా కుటుంబాలు సమస్యలు లేకుండా చల్లంగా ఉంటాం. వచ్చే మహాజాతరకు ఈ మొక్కును చెల్లిస్తాం. అని లేఖలో రాయడం హుండీల లెక్కింపులో బయట పడడం సంచలనం కలిగించింది. అధికారులు, పూజారులు ఆశ్చర్యపోయారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఎన్నో కుటుంబాలలో కలకలం కలిగించింది. రెండవ దఫాగా కానుకల లెక్కింపులో దొంగ నోట్లు బయట పడి కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా చీటీలో ఓ మహిళ భక్తురాలు కోరిన కోరికను దేవతలు తీర్చాలని కలకలం రేపింది. నాలుగవ దఫాగా హుండీలో ఏమీ రానుందో అనే విధంగా అందరు ఎదురుచూస్తున్నారు.




## త్రాగునీటి సరఫరాపై నిర్లక్ష్యం ఎందుకో ...?

**తాడ్వాయి బస్టాండ్‌లో నిరూపయోగంగా మినీ వాటర్ ట్యాంక్**

**దాహంతో తపిస్తున్న ప్రయాణికులు**

**మండల కేంద్రంలోనే ఇలా ఉంటే గ్రామాల్లో పరిస్థితి ఏంటి ?**



**మేడారం, ప్రభాతవార్త :** సాగునీటి సరఫరాపై అధికారులకు నిర్లక్ష్యమెందుకోనని ప్రజాప్రతినిధులు ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ప్రయాణికులకు త్రాగునీటి సౌకర్యం లేక దాహంతో అల్లాడిపోతున్నారు. బస్టాండ్‌లో త్రాగునీటి కోసం మినీ వాటర్ ట్యాంకును గతంలో ఏర్పాటు చేశారు. ఇది వరకు ఉన్న ఎంపీడీవో త్రాగునీటి సౌకర్యాన్ని మిగతా వాళ్ళతో చేయించి బోరు ద్వారా ఈ ట్యాంకునకు నీటి సరఫరా చేసేది. ఈ రెండు సంవత్సరాల కాలంగా బస్టాండ్‌లోని మినీ ట్యాంకు విషయాన్ని పట్టించుకోవడం లేదు. వివిధ గ్రామాలకు వెళ్ళే ప్రయాణికులే వందలాది మంది బస్టాండ్‌లో దిగుతున్నారు. దాహంతో వేస్తే అందుబాటులో త్రాగునీరులేక గొంతెండిపోతుంది. పిల్లా పాపలు దాహం వేస్తే పరిస్థితి దారుణంగా ఉంటుంది. మండల కేంద్రంలోనే ఈ విధంగా ఉంటే మారుమూల గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఇంకా ఏ విధంగా ఉంటుందో అంటూ ఆరోపిస్తున్నారు. ఎండల తీవ్రత బాగా పెరిగింది. బస్టాండ్‌లో దిగిన ప్రయాణికులు దాహం వేస్తే హోటళ్ళ వద్దకు వెళ్ళి త్రాగునీటి త్రాగి దాహం తీర్చుకోవాల్సి వస్తుంది. లేకపోతే దుకాణాలలో మినరల్ వాటర్ బాటిల్స్ కొనుగోలు చేసి త్రాగుతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టణాలకే పరిమితం అయ్యారు. ప్రజల త్రాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదంటున్నారు. తాడ్వాయి బస్టాండ్‌లోని మినీట్యాంకును శుభ్రం చేయించి త్రాగునీటి సరఫరా నల్లాల ద్వారా వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## గట్టమ్మ పూజారులపై ముదిరాజుల దాడిని ఖండించండి

**దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి**

**నాయకపోడు హక్కుల పోరాట సమితి**

**వ్యవస్థాపక అధ్యక్షులు సుధాకర్ నాయకపోడ్**

**పోలిట్ బ్యురో సభ్యులు బొల్లెం సారన్న నాయకపోడ్**

**పోడు దెబ్బ జాతీయ కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ**



**ములుగు, మార్చి 4, ప్రభాతవార్త :** గట్టమ్మ పూజారులైన ఆదివాసీ నాయకపోడ్ లపై జాకారం ముదిరాజుల దాడిని ఖండించాలని, దాడిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నాయకపోడు హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బా సుధాకర్ నాయకపోడ్, పోడ్ దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు, చత్తీస్‌ఘడ్ స్టేట్ ఇంచార్జీ బొల్లెం సారన్న నాయకపోడు, పోడు దెబ్బ జాతీయ కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ లు అన్నారు. గత మూడు దశాబ్దాలుగా జాకారం గ్రామ పంచాయతీ ముదిరాజు కులస్తులు గట్టమ్మ దేవాలయం పై కన్ను వేసి అక్కడి ఆర్థిక వనరులను దోచుకొనుటకు సిద్ధమయ్యారు. గట్టమ్మను వివాదం చేస్తూ స్థానిక ములుగు నాయక్ పోడ్ లను పూజారులు రాజకీయ అండ దండ లతో ఇబ్బందులకు గురి చేస్తూ భౌతిక దాడులకు దిగుతున్నారని వారన్నారు. గట్టమ్మ ఆదివాసీ పూజారులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆదివాసీ నాయకపోడు సంఘం తీవ్రంగా ఖండించారు. ములుగు జిల్లా పోడ్ దెబ్బ నాయకత్వం సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులకు మనోధైర్యాన్ని అందించాలని తెలిపారు. పోలీస్ అధికారులను, రెవెన్యూ అధికారులను, ఫారెస్టు అధికారులను కూడా కలిసి వారితో మాట్లాడి నివేదిక తయారు చేయాలని వారు పేర్కొన్నారు.

## ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌కి అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :** యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రొ.జ్యోతికి అధ్యాపకులు డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ రమేష్‌లు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ అధ్యాపకుల సహకారంతో వందసంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకమైన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రతిష్టను నిలబెట్టడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని తెలియచేశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడానికి వారి సమస్యలను విశ్వవిద్యాలయం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చొరవ చూపుతానని తెలిపారు. అందరి సూచనలు సలహాలతో కళాశాల అభివృద్ధికి ప్రయత్నిస్తానని తెలిపారు.



# వేసవిలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూడాలి

**-రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,మంచినీటి సరఫరా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: వేసవిలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్నీ గ్రామపంచాయతీలు,ఆవాసాల్లో తాగునీటి సరఫరా జరగాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను అదేశించారు.సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీపీవో, మిషన్ భగీరథ, డీఆర్డీవో, ఇతర శాఖల అధికారులతో తాగునీటి సరఫరా, మంచినీటి బావులు, చేతి పంపులు, ఇంట్రా నెట్వర్క్ మరమ్మత్తులు, నియోజకవర్గాలకు సంబంధించిన ప్రతిపాదనలు, తదితర అంశాలపై



సమావేశమయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ తాగునీటి పైప్ లైన్లు,మైనర్ లీకేజీ, మోటార్ల మరమ్మత్తులు చేయించాలని అన్నారు.వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు.గ్రామపంచాయతీల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఈ నెల 7 నుండి 15వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు.15వ తేదీ నాటికి పైప్ లైన్లు,లీకేజీలు, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ప్రతిరోజు తాగునీటి సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమావేశం నిర్వహించాలని,గ్రామాల్లో అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలన్నారు. తాగునీటి సరఫరాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.తాగునీటి సరఫరాకు సంబంధించి నీటి ట్యాంక్లను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో హనుమకొండ జిల్లా నుండి అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, డీపీవో లక్ష్మీ రమాకాంత్, డీఆర్డీవో నాగ పద్మజ, అడిషనల్ డీఆర్డిఓ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ సీఈ శ్రీనవాసరావు, ఎస్ఈ మల్లేశం, ఈఈ రామాంజనేయులు, డీఈలు జీవన్ ప్రకాష్, సునీత, శ్వేత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ విగ్రహా ప్రతిష్టాపనకు అనుమతి ఇవ్వండి

**-ప్రజాసంఘాల విజ్ఞప్తి**

ప్రభాతవార్త-బాలసముద్రం:



ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని హన్మకొండలోని అంబేద్కర్ చౌరాస్తాలో ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని కోరుతూ గద్దర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ నాయకులు హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ను కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డా.జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాజీపేట, హన్మకొండ, వరంగల్ పట్టణాలలోని 50కి పైగా సంఘాలు, సంస్థలతో అనేక సమావేశాలు నిర్వహించామని,హన్మకొండలోని అంబేద్కర్ చౌరాస్తాలో గద్దర్ విగ్రహం పెట్టాలని ఏకాభిప్రాయంతో తీర్మానం చేశారని కలెక్టర్కు వివరించారు.ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన గొప్ప వాగ్గేయకారుడు గద్దరహ వరంగల్ ఆర్ఈసీలో బిటెక్ చదివాడని,ప్రజల కోసం ఎన్నో పాటలు రాసి ఆలాపించాడని,తెలంగాణ ఉద్యమాన్ని నడిపి రాష్ట్రం సాధించిన నాయకుడు అని ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కోండ్ర నర్సింగరావు అన్నారు.గద్దర్ విగ్రహాన్ని పెట్టుకోవడం హన్మకొండ గౌరవం వస్తుందని మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు అన్నారు.దళిత గిరిజన వర్గాల విముక్తి కోసం పనిచేసిన గద్దర్ స్మారకంగా విగ్రహం పెట్టటానికి జిల్లా అధికారగణం తోడ్పాటు నందించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు.ఆ తర్వాత గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జి కమీషనర్గా ఉన్న వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు మరో వినతిపత్రం సమర్పించారు.ఇద్దరు కలెక్టర్లు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ ఉపాధ్యక్షులు గోవర్ధన్, వికెసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, విగ్రహ కమిటీ ట్రెజరర్ చింతం ప్రవీణ్, టీచర్స్ నాయకులు కొమ్ముల బాబు, టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, గద్దర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు

హసన్ పర్తి ప్రభాతవార్త:



వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు జన్మదిన వేడుకలను హసన్ పర్తి మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కిసాన్ సెల్ హనుమకొండ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కేక్ను కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నాగరాజు అతి ఉత్సాహంతో ఆరోగ్యంగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మరింత చొరవ చూపుటకు పూర్తి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు ఆయన తెలిపాడు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అంచలంచలుగా అమలు చేస్తూ ప్రజలకు మరింత చేరువ అయ్యిందని, ఎమ్మెల్యే నాగరాజు సైతం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ ముమేకం కావాలని కోరారు. అనంతరం ఎర్రగట్టుగుట్ట సమీపంలో వేడుక మందిరంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, కార్యకర్తలు రక్తాన్ని దానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సుమారు 50 మంది కార్యకర్తలు రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తోకల లక్ష్మారెడ్డి, 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ జడ్పీటీసీ పోతరాజు శ్యామల ప్రభాకర్, ఎస్సి సెల్ నాయకుడు గొర్రె కిరణ్, అరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్, బల్సుకూరి శ్రీనివాస్, వేల్పుల సంపత్ యాదవ్, సింగర్ సతీష్, నేదునూరి సునీల్, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, పెగడపల్లి సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ప్రభాతవార్త-కరీమాబాద్:



భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా, పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వరంగల్ తూర్పు, నర్సంపేట మండలం/ డివిజన్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులుగా గంట రవి కుమార్ను నియమించినట్లు వారికి శుభా కాంక్షలు తెలుపుతూ బూత్ స్థాయి వరకు పార్టీ భలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.

# రైతు సమస్యలను పరిష్కరించాలి

**-ఎంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్రెడ్డి హంసారెడ్డి**

ప్రభాతవార్త- బాలసముద్రం:



రైతు సమస్యలను పరిష్కరించాలని ఎంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్రెడ్డి హంసారెడ్డి అన్నారు. ఎంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ రాధిక గుప్తాని కలిసి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఎన్రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ 2020-21 సంవత్సరంలో జరిగిన 14 నెలల రైతు పోరాటంలో దాదాపు 950 మంది రైతులు మరణించారు. ఆ పోరాట ఫలితంగా ప్రధానమంత్రి రైతు నల్ల చట్టాలను రద్దు చేసినట్లు ప్రకటన చేసి సుమారుగా సంవత్సరం దాటింది. అయినా రైతుల డిమాండ్లను ఇప్పటి వరకు నెరవేర్చలేక పోవడం సిగ్గుచేటని వారన్నారు. దాని కారణంగా మళ్ళీ రైతులు ఫిబ్రవరి 14 2020 నుండి మలిదశ పోరాటానికి పూనుకున్నారు. ముఖ్యంగా హర్యానా పంజాబ్ ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ మహారాష్ట్రకు సంబంధించిన రైతులు వారి ట్రాక్టర్లలో సంవత్సరానికి సరిపడా సరుకులు నింపుకొని ఢిల్లీకి ప్రయాణమన రైతులను మిలిటరీ బలగాలను మోపి రబ్బర్ ఉపసంహరించాలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా పూనుకొని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నీల రవీందర్మాస్, స్వాతిగద్దం, నాగరాజు, తదిరులు పాల్గొన్నారు.

# దసరా ప్రయాణికుల లక్కీడ్రాను విడుదల చేసిన ఆర్టీసి

ప్రభాతవార్త- బాలసముద్రం:

దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింట్ డైరెక్టర్ శ్రీ.వి.సి.సజ్జనర్ ఆదేశానుసారం అక్టోబర్ 18 నుండి 30 వరకు ఆర్టీసి బస్సులలో ప్రయాణించిన ప్రయాణికుల కొరకు టిఎస్ఆర్టీసి ఏర్పాటు చేసిన లక్కీడ్రాను సోమవారం వరంగల్ రీజినల్ మేనేజర్ ఆధ్వర్యంలో హనుమకొండ బస్టాండ్లో మహిళా కండక్టర్లు, బస్టాండులో ప్రయాణికుల ఆధ్వర్యంలో మహిళా ప్రయాణికురాలు డ్రాను తీశారు. ఇట్టి లక్కీడాలో మహిళ ప్రయాణికుల విజేతలు ఎన్.విజయలక్ష్మి 6300714827, కే.శ్యామల 6281690313, సిహెచ్ జయ 9515929289, సోనియా 8639596508, కోరె అస్మిక 7673979045, లక్కీ డ్రాజు పురుష విజేతలు జె.రాజు 9652982257, మోర మార్కండేయ 99895032704, బి.వెంకన్న 9652713975, ఈ.అనిల్ 9381417522, ఎస్.శ్రీనివాస్ 9848768530 ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ జే.శ్రీలత మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఆర్టీసికి ప్రయాణికులకు మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ఆర్టీసి తరుపున ప్రయాణికులకు ఈ లక్కీ డ్రా చిరుకానుక అని, ప్రయాణికులందరు మళ్లీ మళ్లీ ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించాలని సూచించారు. ఈ లక్కీడ్రా విజేతలరకు ఒక్కొక్కరికి రూ.9900 నగదు బహుమతి అందజేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశరాజు, భానుకిరణన, వరంగల్ 1 డిపో మేనేజర్ వంగాల మోహన్రావు, ఆర్టీసి సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, ఇతర ఆర్టీసి సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ విభాగాల పరిశీలన

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి సోమవారం కళాశాలలోని పరీక్షల నిర్వహణ, పరీక్షల విభాగం, కార్యాలయ విభాగాలను పరిశీలించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ ప్రొ.జ్యోతి మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కలిగి ఉందని, విద్యార్థులకు పరీక్షల నిర్వహణ, క్యాలెండర్ ప్రకారంగా నిర్వహించాలని, అంతేగాకుండా పరీక్షలు అయిపోయిన 45రోజుల్లో ఫలితాలు వెల్లడి జరగాలన్నారు. ఇందుకోసం పరీక్షల విభాగం ఎప్పటికప్పుడు అప్డేట్గా వ్యవహరించాలని పరీక్షల విభాగం అధికారులను కోరారు. కళాశాల లైబ్రరీ పరిశీలించి లైబ్రరీలోపుస్తకాలు పత్రికలు జర్నల్స్ విద్యార్థులకు అందుబాటులో ఉండాలని, అదేవిధంగా కార్యాలయ నిర్వహణ విధానాన్ని ఎప్పటికప్పుడు పెండింగ్ పనులు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులకు స్కాలర్షిపులు, ఐడీకార్డులు, మెమోలు ఇచ్చే కౌంటర్లు టైం ప్రకారంగా వ్యవహరించాలని, విద్యార్థులకు, అధ్యాపకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కార్యాలయ సిబ్బంది పనిచేయాలని ప్రిన్సిపాల్ సూచించారు. ప్రిన్సిపల్ వెంట వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్పుల్ల రమేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటిల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

**-రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం**

**-ఉచిత కరెంట్ బిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే మురళినాయక్**

మహబూబాబాద్,మార్చి 4,ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారెంటిలను అమలు చేస్తుండడంతో ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని మహబూ బాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యా లయం ఆవరణలో ఎస్.ఈ జలగం నరేష్ ఆధ్వ ర్యంలో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత బిల్లు పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అందులో భాగంగానే ఇచ్చిన హామిల్లో ఇప్పటికే నాలుగు పథకాలను అమలు చేశామన్నారు. గృహజ్యోతి పథకం నిత్య ప్రక్రియ అని తెల్లరేషన్ కార్డు ఉన్నవారందరు ఈ పథకానికి అర్హులన్నారు. ప్రస్తుతం రాని వారు గ్రామాల వారు అయితే మీ తెల్లరేషన్ కార్డు తీసుకొని ఎంపిడివో కార్యాలయంలో అధి కారులను కలవాలని, మున్సిపాలిటి కేంద్రంలో అయితే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంద ర్శించి పథకాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చాక ఇప్పటికే 30వేల ఉద్యోగాల భర్తికి సమాయత్తం అవుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుందని, పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో మిగిలిన 1,70000వేల ఉద్యోగాలను అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసు కుంటుంద న్నారు. ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న 32727మంది లబ్ధిదారులకు ఈ పథకం అందుతుందన్నారు. ఈ పథకానికి కిరాయికి ఉండే వారు కూడా అర్హులే అన్నారు. మిగులు




బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ధ్వజమెత్తారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుండే అన్ని శాఖలను ప్రక్షాళన చేస్తూ నిర్మాణాత్మక తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిన డిఈ విజయ్, ఎడి శ్రీనివాస్, ఎవో రమేష్, ఎఈ కె. నవ్యశ్రీ, సంగీత, లైన్ ఇన్‌స్పెక్టర్ దశరథం, లైన్‌మెన్ పడాల శ్రీనివాస్, సురేష్, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గింది

**-గత కొన్ని రోజుల ఉత్కంఠకు తెరపడింది**

**-పోలీస్‌బందోబస్తు నడుమ అవిశ్వాస తీర్మాణం**

మహబూబాబాద్,మార్చి 4,ప్రభాతవార్త

గతనెల మహబూబాబాద్ మున్సిపాలిటి వైస్‌చైర్మన్ పదవిపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాగా అప్పటి నుండి ఉన్న ఉత్కంఠకు సోమవారంతో తెర పడింది. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశాల మేరకు ఆర్డివో సమక్షంలో చేపట్టిన అవిశ్వాస తీర్మాణంలో మొత్తం 35మంది ఎక్స్‌అఫిషియో సభ్యులు 3తో కలుపుకొని మొత్తం 38మందికి గాను అందులో 30మంది వైస్‌చైర్మన్‌కు వ్యతిరేకంగా చెతులెత్తారు. అవిశ్వాసానికి ఒకరు వ్యతిరేకంగా చేయి ఎత్తగా ఇద్దరు తటస్థంగా ఉంన్నారు. మెజార్టీ సభ్యులు వైస్‌చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేసినందున అవిశ్వాసం నెగ్గిందని ఆర్డివో, ప్రిసైడింగ్ అధికారి అలివేలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం వైస్‌చైర్మన్‌గా ఎం.డి ఫరీద్‌ను ఎన్నుకోవడం జరిగిందని అయితే అతని పనితీరు ఏమాత్రం బాగాలేదని, అదేవిధంగా కౌన్సిలర్‌లను కలుపుకొని పోయేవిధానం నచ్చక అవిశ్వాస తీర్మాణం పెట్టడం జరిగిందన్నారు. కౌన్సిలర్‌లకు అభివృద్ధి పనులకు



ఏమాత్రం సహకరించకుండా ఉండడంతో అవిశ్వాసానికి పునుకోవడం జరిగిందన్నారు. దీనికి సహకరించిన కౌన్సిలర్‌లందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మేడారం భక్తులకు మెరుగైన వైద్యసేవలు..!

**-జాతర అనంతరం వైద్యం అందించడం ఎంతో గొప్పదనం**

**-ఇసుక పోస్తే రాలని విధంగా భక్తుల సందర్శన**

**-డిఎం అండ్ హెచ్‌వో అప్పయ్య సేవలు మరువలేని లక్ష్యాలు**

**-వైద్యులు, సిబ్బంది నిరంతర కృషి అభినందనీయం**

మేడారం, ప్రభాతవార్త :

మహాజాతర ముగిసినప్పటికి ఇంకా ఇసుక వేస్తే రాలని విధంగా భక్తులు వస్తున్నారు.ఈ క్రమంలో మేడారంలో కళ్యాణమండపం, వైద్యశిభిరాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలకు చెందిన డాక్టర్‌లు, స్టాఫ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్‌లు, మలేరియా అధికారులు, ఏఎన్ఎంలు ఈ క్యాంపులో సేవలందిస్తున్నారు. వైద్యక్యాంపు ఇంకా నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని పలు మండలాల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు అంటున్నారు. జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య మేడారంలోని హెల్త్ శిభిరాన్ని సందర్శించారు. జాతర అనంతరం నుండి ఇప్పటికే దాదాపుగా 10 రోజులు కావస్తుందని అన్నారు. నిరుత్సాహ పడకుండా వైద్యులు సిబ్బంది ఓపికతో వైద్యం చేయడం వాళ్ళ సేవలను అభినందించవచ్చునని అన్నారు. 10 రోజుల్లో అవుట్ పేషెంట్లను 1000



మందికి ఓపీలో 121 మందిని ఐపీ చేయించడం జరిగిందన్నారు. హెల్త్ క్యాంపులో రాత్రి, పగళ్ళు అని లేకుండా సేవలందిస్తున్నారు. వరంగల్ నివాసి కృష్ణ అనే వ్యక్తికి పిడుసు రావడంతో స్పృహ కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న డిఎం అండ్ హెచ్‌వో స్వయంగా ఆ వ్యక్తికి వైద్యం చేసి బ్రతి కించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు పంపించారు. ఎవ్వరూ కూడా క్యాంపు ముగిసే వరకు వెళ్ళ వద్దని ఆదేశించారు. సోమవారం విధుల్లో వైద్యులు వేణుకుమార్, పీహె చ్ఎన్ శైలజ, సూపర్‌వైజర్ జయశ్రీ, సోమలక్ష్మి, అరుణ, శ్రీసీత ఉన్నారు.

## ఉద్యోగ నియామకపత్రాలు అందుకునేందుకు తరలిన అభ్యర్థులు

**- వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలోని 80మంది టీజీటీ/జేఎల్/డీఎల్, పోలీస్‌కానిస్టేబుల్, మెడికల్ అభ్యర్థులు నియామకపత్రాల అందుకునేందుకు హైదరాబాద్ తరలివెళ్లినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తెలిపారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా గురుకులాల్లో ఎంపికైన టీజీటీ/జేఎల్/డీఎల్, పోలీస్‌కానిస్టేబుల్, మెడికల్ అభ్యర్థులకు నియామకపత్రాలు అందచేయనున్న నేపథ్యంలో జిల్లానుంచి ఎంపికైన 80మంది అభ్యర్థులను రెండు ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అభ్యర్థులతో కూడిన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. వాహనాలలో అభ్యర్థులతోపాటు జిల్లాస్థాయి అధికారులను పంపించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీపీవో రంగాచారి, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, సివిల్‌సప్లయ్ డీఎం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, మార్చి 4, ప్రభాతవార్త : ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి ప్రజలు ఇచ్చిన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు కలెక్టర్ సమావేశపు హాలులో సోమవారం గ్రీవెన్సు కార్యక్రమం అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజతో కలిసి నిర్వహించారు. గ్రీవెన్స్యూ లో మొత్తం 35 దరఖాస్తులు రాగా అందులో 30 రెవెన్యూ, 5 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. అలాగే ఈ నెల 7న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి సీతక్క సమీక్షా సమావేశం ఉన్నందున వివిధ శాఖల అధికారులు నివేదికలు సిద్ధం చేసి మంగళవారం కలెక్టరేట్‌లో అందజేయాలని ఆమె తెలిపారు.

# పరకాలలో కారు గల్లంతు

**-కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ నేతల పరుగు**

**-హైదరాబాద్‌కు తరళిన నేతలు**

పరకాల- ప్రభాతవార్త:



పరకాల ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ గల్లంతు అయింది. కాంగ్రెస్ పార్టీ వైపు ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు, సోమవారం హైదరాబాద్‌కు తరళిపోయినట్లు సమాచారాం. దీంతో పరకాల ప్రాంతంలో ఆ పార్టీ కారు గల్లంతు అయిపోయినట్లేనని చర్చలు జరుగుతున్నాయి. పరకాల పురపాలక సంఘం పాలకవర్గ ప్రజాప్రతినిధులు, ఎంపిటీసీలు, జడ్పిటిసిలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పరుగులు తీసినట్లు సమాచారం. ఎన్నికలకు ముందు బిజెపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఇటీవల కాంగ్రెస్‌లో తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం. దీంతో ప్రధాన పార్టీలో కొనసాగుతున్న నాయకులు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సందిగ్ధ పరిస్థితుల్లో కొట్టు మొట్లా డుతున్నారు. ఈ క్రమంలో రాభోయే లోక్ సభ ఎన్నికల తర్వాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ముందస్తుగానే అధికార పార్టీలో చేరడం ముఖ్యమని భావిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు హైదరాబాద్‌కు తరళివెళ్లినట్లు సమాచారం.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**-డిఎస్పి తిరుపతిరావు**

కురవి,మార్చి 4,ప్రభాతవార్త

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని డిఎస్పి తిరుపతి రావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని నాగార్జున విద్యా లయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉంటే సమాజంలో జరిగే అన్యా యాలపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయవచ్చున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, విద్యార్థి దశ, సామాజిక బాధ్యత పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఉన్నత చదువులకు విద్యార్థి దశ ఎంతో కీలకమని తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను, లక్ష్యాలను మరిచిపోవద్దన్నారు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్సై గోపి, పాఠశాల కరస్పాండెంట్ భూక్య రవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

*పోచమ్మ మైదాన్, మార్చి 04, ప్రభాతవార్త*

సికెంఎ ప్రభుత్వ కళాశాల లైబ్రరీలో మహిలా ఎంపవర్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్‌రావు మాట్లాడుతూ మనిషికి సాంగత్యం ప్రభావంతోనే ఒక సమస్య కలిగిన ఒక మంచి స్టేజీకి వెళ్లడం జరుగుతాయి. మన చుట్టూ ఉండే వారి స్వభావాలు మన కాలక్షేపాల లక్షణాలు మన ఆలోచనలపై ప్రభావం చూపిస్తా యన్నారు. ప్రతికూల ఘటన ఎదురైనపుడు మనసు కృంగిపోకుండా ఆ సమయంలో చదివే పుస్తకం వినే సంగీతం చూసే దృశ్యం మనకు ధైర్యాన్ని ఇచ్చేలా ఉంటాయన్నారు. అపుడు విపరీత భావాలు కలగకుండా ఆడ పిల్లలైనా, మగ పిల్లలైనా మనకు ఎటువంటి



సమస్యలు వచ్చినా సమస్యతో లేదా సమాజంతో పోరాడి నిలదొక్కుకోవాలన్నారు. అంతేకాని యువతి యువకులు ఆత్మహత్యల కుపాల్పడరాదని, జీవితమనేది సమస్యల సుడిగుండమని, కష్టనష్టాలు వస్తూ పోతఊ ఉంటాయని, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన వారే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బిఎస్సీ, బిజెడ్‌సి, ఎంపిసిఎస్, బికాం జనర్, బిఎలకు సబంధించిన విద్యార్థులు సమాజంలో మహిళలపై జరిగే అకృత్యాలను వారి మాటలు, పాటలు, కవితల రూపంలో చక్కగా వివరించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల తరుపున పార్టిసిఫేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి, కార్యక్రమం ఆర్గనైజర్సు



లైబ్రరీ అనిల్, సుమలత, మోహన్ కుమార్, కెప్టెన్ సతీష్, రమేష్, రవి పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు 216విద్యార్థుల గైర్హాజరు

*జనగామ టౌన్, మార్చి4 ప్రభాతవార్త :*


జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, సోమవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 216మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, సోమవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 4735మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3570 ఉండగా 3485మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 85మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1381మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1250మంది విద్యార్థులు హాజరు కాగా, 131మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4951మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4735మంది విద్యార్థులు హాజరు కాగా, 216మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 95.64శాతం మంది హాజరైనట్లు తెలిపారు. సోమవారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, టీఎస్ డబ్ల్యు ఆర్‌జెఏసీ ఘన్‌పూర్, మోడల్ జూనియర్ కాలేజీ ఘన్‌పూర్ కళాశాలలను సందర్శించగా, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు దేవరుప్పులలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు జఫర్గడ్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీతోపాటు పాలకుర్తిలోని టీఎస్ డబ్ల్యుఆర్‌జెసీ కళాశాలలను సందర్శించారు.

# వేసవిలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూడాలి

### -రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,మంచినీటి సరఫరా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

వేసవిలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్నీ గ్రామపంచాయతీలు, ఆవాసాల్లో తాగునీటి సరఫరా జరగాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,మంచినీటి సరఫరా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను అదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీపీవో, మిషన్ భగీరథ, డీఆర్డీవో, ఇతర శాఖల అధికారులతో తాగునీటి సరఫరా, మంచినీటి బావులు, చేతి పంపులు,



ఇంట్రా నెట్వర్క్ మరమ్మత్తులు, నియోజక వర్గాలకు సంబంధించిన ప్రతిపాదనలు, తదితర అంశాలపై సమావేశ మయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సూల్తానియా మాట్లాడుతూ తాగునీటి పైప్ లైన్లు, మైనర్ లీకేజీ, మోటార్ల మరమ్మత్తులు చేయించాలని అన్నారు.వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు.గ్రామపంచాయతీల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఈ నెల 7 నుండి 15వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు.15వ తేదీ నాటికి పైప్



లైన్లు,లీకేజీలు, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ప్రతిరోజు తాగునీటి సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమావేశం నిర్వహించాలని,గ్రామాల్లో అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలన్నారు.తాగునీటి సరఫరాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.తాగునీటి సరఫరాకు సంబంధించి నీటి ట్యాంక్‌లను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా నుండి అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, డీపీవో లక్ష్మీ రమాకాంత్, డీఆర్డీవో నాగ పద్మజ, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ సీఈ శ్రీనవాసరావు, ఎస్ఈ మల్లేశం, ఈఈ రామాంజనేయులు, డీఈలు జీవన్ ప్రకాష్, సునీత, శ్వేత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కలెక్టర్‌పై ఫిర్యాదు అవాస్తవం

### తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

### ఇన్స్‌పెక్టర్ ఎల్.పవన్ కుమార్

*పోచమ్మ మైదాన్, వరంగల్ ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని దేశాయిపేటకు చెందిన జన్ను నూతన్‌బాబు అనే వ్యక్తి ప్రభుత్వానికి చెందిన భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, ఆ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వరంగల్ కలెక్టర్‌కు, అలాగే బల్దియా ఉన్నతాధికారులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. అందుకు



వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య ఆ అక్రమణ దారులపై చర్యలు తీసు కోవాలని ఆదేశించినట్టు సమా చారం. ఇదే విషయంపై కూడా వరంగల్ ఇంతజర్గంజ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా ఈ దరఖాస్తులో వరంగల్ జిల్లా కలెక్టర్‌తో పాటు బల్దియా ఉన్నతాధి కారులపై ఇంతేజర్గంజ్ పోలీసు స్టేషన్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు ఇచ్చినట్టుగా, దరఖాస్తు రశీదులో ఉన్నట్టుగా వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరగుతుంది. ఈ వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని, ఇలాంటి తప్పుడు ప్రచారం చేసినట్టయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోడతాయని ఎస్ఐ పవన్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.




## కార్పొరేటర్‌కు మాజీ ఎమ్మెల్యే నరేందర్ పరామర్శ

*పోచమ్మ మైదాన్, మార్చి 04, ప్రభాతవార్త*



ఇటీవల అనారోగ్యానికి గురై గంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వరంగల్ తూర్పు నియోజకవర్గం 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామిని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోమవారం పరామర్శించారు. ఆయన వెంట డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు మారుపల్ల రవి, సిద్ధంరాజు, గందె కల్పన నవీన్, బోగి సువర్ణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

*జనగామ టౌన్, మార్చి4 ప్రభాతవార్త :*



జిల్లా న్యాయమూర్తిని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మర్యాద పూర్వకంగా కలిసారు. సోమ వారం జనగామ జిల్లాలోని కోర్టు కార్యాలయంలో జిల్లా న్యాయ మూర్తి రవీందర్ శర్మను జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేశారు. జనగామ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మొదటిసారిగా జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసారు.

## బల్దియా ప్రజావాణిలో 76వినతుల స్వీకరణ

*వరంగల్ కార్పోరేషన్, ప్రభాతవార్త :*

ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్క రించుకొని సోమవారం బల్దియా ప్రధాన



కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్‌తోపాటు బల్దియాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరై ప్రజలనుంచి 76వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయా విభాగాలకు చెందిన వినతులను అందచేసిన సత్వర పరిష్కారించాలని తెలిపారు. ఈసందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ శాఖకు 16, హెల్త్ అండ్ సానిటేషన్‌కు 6, రెవెన్యూశాఖకు 14, టౌన్‌ప్లానింగ్‌కు 40 మొత్తం 76ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో సిటిప్లానర్ వెంకన్న, ఎస్ఈ కృష్ణరావు, సీఎంహెచ్ఓ డా.రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, డీసీపీ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ప్రజలను మోసం చేస్తున్న ముఠా అరెస్ట్

- ఇనుప పెట్టెకు అద్భుతశక్తులు అని చూపి మోసం
- ఏసీపీ దామోదర్‌రెడ్డి



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజలను మోసగించేందుకుగాను దొంగలు ఎన్నో ఎత్తుగడలు వేస్తు పథకం ప్రకారం దోచుకుంటున్నారు... ఇలా ఎత్తుగడలు వేసి మధ్యలోనే పోలీసులకు దొరికిపోవడంతో వారి గుట్ట రట్టయిన సంఘటన జనగామ జిల్లాలో జరిగింది. సంఘటనకు సంబంధించిన ఏసీపీ దామోదర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి.. జనగామ మండలం పెంబర్తిపై జనగామ ఎస్ఐ సృజన్ వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానితంగా ఉన్న ఒక ఆటోలోని వ్యక్తులను పట్టుకొని విచారించారు. తనిఖీల్లో వారి దగ్గర నుంచి ఒక ఇనుప పెట్టె లభ్యమైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పోలీసులు పెట్టెగురించి వారు వేసిన ఎత్తుగడల గురించి వారి పద్ధతిలో ఆరాతీయగా సదరు ఇనుప పెట్టెను విక్రయించడానికి వెళ్లుతున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ పెట్టె ఆకాశం నుంచి ఉల్కలు తెగిపడినప్పుడు దొరికిందని, ఈ అద్భుతమైన పెట్టె ఎవరివద్ద ఉంటే వారు కోటీశ్వరులు అవుతారని ప్రజలను నమ్మించి దానిని 50కోట్లకు విక్రయించేందుకు పథకం పన్ని వెళ్లుతున్నట్లు తెలిపారన్నారు. ప్రజలు ఇలాంటి మాయమాటలు నమ్మవద్దని, చిన్న సాంకేతికత పద్ధతులను ఉపయోగించి పెట్టెలోనుంచి నిప్పురవ్వలు చిమ్మేవిధంగా తయారు చేశారని, ఇది చూసిన అమాయక ప్రజలు నమ్ముతుంటారని, ఇలాంటి వారిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏసీపీ కోరారు. కాగా, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐ సృజన్, కానిస్టేబుల్ కర్ణాకర్, రామన్న సాగర్, అనిల్‌కుమార్‌లను డీసీపీ సీతారాం, ఏసీపీ దామోదర్‌రెడ్డి అభినందించారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీచేసిన ఎమ్మెల్యే

*దేవరుప్పుల, మార్చి4 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్, తహసీల్దార్ ఐ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీపీ బస్వ సావిత్రి, ఉప తహసీల్దార్ నవీన్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాంజీపేట గ్రామస్తులు హర్షం

*రఘునాథపల్లి, మార్చి4 ప్రభాతవార్త :*



మండలంలోని బాంజీపేట గ్రామానికిచెందిన కన్న లక్ష్మీ-సోమనర్సయ్య దంపతుల కుమారుడు కన్న భాస్కర్ గురుకుల జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించాడు. ఇటీవల తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ రిక్రూట్మెంట్ బోర్డ్‌వారు ప్రకటించిన ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 24వ ర్యాంక్‌తో మల్టీజోన్ 2లో 11వ ర్యాంక్‌తో తెలుగు జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించాడు. పేద కుటుంబంలో పుట్టి పెరిగిన భాస్కర్ తన విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లోనే పూర్తిచేశారు. చదువుపై న్న మక్కువతో ప్రైవేటు జాబ్ చేస్తూనే దూరవిద్య ద్వారా ఓయూలో పీజీ పూర్తిచేశాడు. అలాగే టీఎస్‌సెట్, యుజీసీ సెట్, జేఆర్ఎఫ్‌లో ఉత్తీర్ణత పొందాడు. భాస్కర్ ఇప్పటికే 2017లో గురుకుల టీజీటీ ఉద్యోగం, 2019 టీఆర్‌టీలో తెలుగు లాంగ్వేజ్ పండిట్ ఉద్యోగం కూడా సాధించాడు. ఇప్పుడు గురుకుల జూనియర్ లెక్చరర్ ఉద్యోగం కూడా రావడంతో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన భాస్కర్‌ను స్నేహితులు, గ్రామస్తులు స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పేదరికం, చదువుకు, ఉద్యోగం సాధించడానికి అడ్డుకాదని, కష్టపడితే తప్పక ఫలితం ఉంటుందని, తన తల్లిదండ్రుల కృషి, భార్య ప్రోత్సాహంతోనే ఈ ఉద్యోగం సాధించానని తెలిపారు.

## బ్రహ్మోత్సవాల వేడుకలను పరిశీలిస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

*పాలకుర్తి, మార్చి4 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీచండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బందోబస్తు ఏర్పాట్లపై పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్, ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్నతో కలిసి ఆలయాన్ని పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు.



## ఐలమ్మ విగ్రహం ఏర్పాటుపట్ల సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*పాలకుర్తి, మార్చి4 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ తెలిపారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహం పెడుతున్నందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలకుర్తి మండలకేంద్రంలో సోమవారం పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి భూమికోసం భుకినతకోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని, విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తామని తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జలగం కుమార్, ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, మండల అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య జిల్లానాయకులు లొంక ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు గుమ్మడిరాజు పావయ్య, చిట్యాల శ్వేతసంపత్, చిట్యాల ఎల్లయ్య, జ్యోతి, కొమురయ్య, చిలూరి సోమరాజు, అంజయ్య, సాంబరాజు, రాజకొమురయ్య, మచ్చ సోమయ్య, గుడికందుల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

*రఘునాథపల్లి, మార్చి4 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ దూదిమెట్ల నరేష్‌ను సోమవారం టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్ర య్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం టీడీపీ నాయకులు ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నాయకులు ఎడ్ల మల్లేశ్, కొంగరి నర్సింగరావు, ఉమ్మగోని నర్సయ్య, అద్దూరి శ్రీనివాస్, నకిర్త సత్తయ్య, ఈర్యానాయక్, ఉమ్మగోని శ్రీహరి, పన్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పెద్దికృష్ణమూర్తి

*దేవరుప్పుల, మార్చి4 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పుల సోమయ్య సోమవారం మరణించగా విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి సోమయ్య భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, రెడ్డిరాజుల రమేష్, ఈదునూరి రామచంద్రారెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు ఉప్పులయ్య, ఉప్పల అనిల్, బోనగిరి యాకయ్య, తోటకూరి రమేష్, చిలుకూరి చంద్రమౌళి, కొంగ అశోక్, రాసాల మల్లయ్య, ఉప్పుల యాదగిరి, చింత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులను సవరించుకోవాలి

-తక్కళ్లపల్లి రవీందర్ రావు

*నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునే ప్రజాపాలన దరఖాస్తులలో తప్పులను సవరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన సెంటర్ల ఏర్పాటులో సోమవారం పట్టణంలోని మున్సిపాలిటీలో ఈ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో లబ్ధిదారులు తొందరపాటులో దరఖాస్తులను తప్పుగా నింపడం, కొంతమంది దూరప్రాంతాలలో ఉండి దరఖాస్తులను చేసుకోలేక పోయారని అన్నారు. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపాలిటీలలో ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. ఎవరైనా లబ్ధిదారులు తమ దరఖాస్తులను సవరించుకోవాలనుకున్నా కొత్తగా దరఖాస్తులు చేసుకోవలనుకున్న ఈ సెంటర్లు ఉపయోగపడుతాయన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ములకల మనీష్ ఉన్నారు.

# రెండో విడత గొర్రెల పంపిణీని నగదు బదిలీ ద్వారా పంపిణి చేయాలి

**-జీఎంపిఎస్ ఆధ్వర్యంలో**

**ఎమ్మెల్యేకు వినతి**

నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త

ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా రెండు విడత గొర్రెల పంపిణిని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కార్యదరిశ పరికి మధూకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణ కేంద్రంలో నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం(జీఎంపిఎస్) ఆధ్వర్యంలో రెండో విడుత గొర్రెల పంపిణిని నగదు బదిలీ ద్వారా పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పరికి మదూకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 80వేల మంది గొల్ల కురుమలు డీడీలు తీసి సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటి




వరకు గొర్రెలు పపిణి చేయకపోవడంపై ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. ఒక్కరోజు డీడీకీ 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీసి గొల్లకురుమలు అప్పుల పాలయ్యారని గత ప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, నాంచారి కుమారస్వామి, బాషబోయిన శ్రీను, జక్క వెంకన్న, ఆవుల రాములు, తోటకూరి రాజయ్య పల్లె రవి, తొగరు కుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

**-పల్స్ పోలియో కేంద్రాలను పరిశీలన**

దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని టిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి వివరాలను అడిగారు.0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు.పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు.శారీరకు దారుఢ్యం పెంపొంది స్తుందన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేయించిన వారికి వేలుకు చుక్కలు పెట్టాలన్నారు,గ్రామీణా ప్రాంతాల్లో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రావాణా సౌకర్యం,మందులు పారితోషకం అందిస్తుందన్నారు.ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ దావాఖానను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రాజ్, సిహెచ్ఓ సలోమి, హెచ్ఈఓ సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబీత, పార్మాసిస్ట్ రమణ, ఏఎన్ఎం సరస్వతి, రజిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన రావుల అరవింద్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నెక్కొండ, మార్చి 4, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల మధుకర్ రెడ్డి తనయుడు అరవింద్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి రామానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కోల్లి వెంకటసుబ్బారెడ్డి, కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చల్ల పాపిరెడ్డి, జన్ను రవి, ఎంపిటిసి రవి, మాదాటి శ్రీనివాస్, బూర్గు నరేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**-పేదల నివాస ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి**

**-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ**

నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త

వినాశనకర విధానాలతో దేశీయ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ఉత్పత్తిలో కీకలమైన రైతులపై ఉక్కు పాదాన్ని మోపుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నాడని ఎంసిపి(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షన కోసం ప్రజల్లో చైతన్యం తేవడానికి ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు



పార్టీ(ఐక్య) నర్సంపేట ముఖ్య కార్యకర్తల సమావేశం కుక్కల యాకయ్య అధ్యక్షతన స్థానిక నర్సంపేట ఓంకార్ భవన్‌లో జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వంగాల రాగసుధ స్వదేశీ నినాదం పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడి ప్రభుత్వ ఆచరణలో విదేశీ కార్పొరేట్ వక్తుల అనుకూల విధానాలతో దేశ సంపదను లూటి చేస్తున్నాడని ఈ క్రమంలో రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ప్రశ్నించి పోరాడే హక్కులు లేకుండా నిర్భంధాన్ని ప్రయోగిస్తున్నదని చారిత్రాత్మక రైతు ఉద్యమానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా పోరాడే రైతులపై కాల్పులను జరిపి రైతు హత్యలకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం పాలు చేసే విధంగా మత రాజ్యాంగా మార్చేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రజస్వామ్య పరిరక్షణ కోసం ప్రజాసమస్యల పరిష్కారంపై రాజకీయాల కతీతంగా ఉద్యమాలను నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్మమంలో ఈర్ల రాజు, పిట్టల యాకయ్య, శామంతుల రతన్, కుసుబాల సతీష్, రాజేష్, గడ్డం కొమ్మాలు, శ్రీనివాస్, జ్యోతి ప్రభాకర్, ముత్తయ్య, రాజు, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తాం

**-ఎమ్మెల్యే దొంతి**

నర్సంపేట, మాచ్చి 4, ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిండచమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఏ పథకమైన వర్తించనిచో తిరిగి ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తు చేసుకొచ్చన్నారు. దరఖాస్తుల స్వీకరణ నిరంతరాయంగా కొనసాగడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపివో సునిల్, ఎంపిపి మోతె కళావతి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సేవాకేంద్రాన్ని వినియోగించుకోవాలి

నల్లబెల్లి, మార్చి 4, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా గృహజ్యోతి మహాలక్ష్మి పథకాలను అమలు చేయుటకు నిర్ణయం తీసుకున్నదని ఒక వేళ ఏదైనా కారణము నుండి మీకు అర్హత ఉండి లబ్ధిరానట్లయితే తప్పు ఒప్పులను సరిచేసుకొనుటకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని ఎవరైతే సమస్యలు ఉన్న వారు ఈ కేంద్రంలో తమ సమస్యల పరిష్కరించుకోగలరని ఎంపడివో ఈ సందర్భంగా తెలిపారు. కూచన ప్రకాష్, మండల పంచాయతీ అధికారి కౌంటర్ ఇంచార్జి గంగాధర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తు నిరంతర ప్రక్రియ

దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని ఎంపిడిఓ డాక్టర్ అరుంధతి అన్నారు.మండల పరి షత్ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహజ్యోతి పథకం వర్తించకుంటే లబ్ధిదారులు విద్యుత్ సర్వీస్ నెంబర్, రిడింగ్ బిల్లు, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ సరఫరా చేస్తున్న కంపెనీల పేరు, సెల్ నెంబర్ దరఖాస్తులో వ్రాసి ఇవ్వాలన్నారు.కార్యాలయంలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో సిబ్బంది ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీధర్ రాజ్, సూపరిండెంట్ రవికుమార్, వీరన్న నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి

**-కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన దీపా దాస్ మున్షి**

**-పార్టీ బలోపేతను కృషి చేస్తా జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి..**



టేకుమట్ల, మార్చి 04, (ప్రభాతవార్త) జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందిరమ్మ స్ఫూర్తితో పాలనలో సామాన్యులకు న్యాయం చేకూరేలా, ప్రజా పాలనలో సామాన్యులకు న్యాయం చేకూరేలా, ప్రజా పాలనలో నా వంతు పాత్ర నిర్వర్తిస్తా టేకుమట్ల జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి సోమవారం అన్నారు. ఈ సందర్భంగా తన అనుచరులతో గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భూపాలపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తాజా మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అనుచరులతో గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం పులి తిరుపతిరెడిడ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయడానికి అవకాశం కల్పించిన అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికి సంక్షేమం అందించే దిశగా ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తూ హామీల అమలుకి కృషి చేస్తున్నది అని. ఇందిరమ్మ పాలన అందిస్తామని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే దిశగా ముందుకు సాగుతూ ప్రజలందరికి న్యాయం చేస్తుందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పాలనలో తాను సైతం భాగ స్వామ్యం కావాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం ఆయన చేశారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి తెలిపారు. తనకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసిసి అధినాయకత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి, సహకరించిన నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరవు సదానందం, గర్మిళ్ళపల్లి ఎంపిటిసి ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, ఎంపిటిసి గంధం వజ్ర సారయ్య, రాఘవపూర్ మాజీ సర్పంచ్ నందికొండ శోభారాణి మహిపాల్‌రెడ్డి, టేకుమట్ల మాజీ సర్పంచ్ పొలాల సరోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తి సంపత్‌గౌడ్, పులి విజేందర్‌రెడ్డి, పులి అంజిరెడ్డి, దువ్వల భాస్కర్, గిద్దముత్తారం, మాజీ సర్పంచ్ పోలవైన పోషాలు రామకృష్ణాపూర్ (వి) మాజీ సర్పంచ్ అడగాని లతా రామారావు, గర్మిళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పుప్పాల రాజు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జన్మదిన వేడుకలు

మొగుళ్ళపల్లి,మార్చి04,(ప్రభాతవార్త): మండల కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకు కోసి తీపి వంపకాలు చేశారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ మోటె దర్మరావు, దుర్గం సురేష్, వేముల రమేష్, నిమ్మల భద్రయ్య, బండి రఘుపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటంచ ఆలయ చైర్మన్‌గా భిక్షపతి..!?

**-15మంది సభ్యులతో కమిటీ**

**-ప్రతిపాదనలు పంపిన అధికారులు**

**-రెండు రోజుల్లో అభివృద్ధి కమిటీ ఏర్పాటు**



రేగొండ, మార్చి 4, (ప్రభాతవార్త) కోడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్ పదవి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకలు ముల్కనూరు భిక్షపతికి దక్కనుంది. ఇప్పటికే 15మంది ధర్మకర్తలతో అధికారులు ప్రతిపాదన పంపినట్లు తెలిసింది. ఈనెల 19నుంచి కొడవటంచ ఆలయంలో లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. అయితే ఈజాతరకు అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు చైర్మన్‌తో పాటు 14మంది ధర్మకర్తల జాబితాను దేవాదాయ శాఖకు పంపినట్లు సమాచారం. మడతపల్లి, గూడేపల్లి, లింగాల, కోడవటంచ గ్రామాలకు చెందిన వారిని ధర్మకర్తలుగా తీసుకున్నట్లు తెలిసింది. రెండు రోజుల్లో ఈకమిటీని అధికారులు అధికారికంగా ప్రకటించనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## కాకతీయుల శిల్పసంపదను భావితరాలకు అందించాలి

గణపురం, మార్చి 4, (ప్రభాతవార్త)



కాకతీ యుల కట్టడాలను భావితరాలకు అందించాలని ఆలయ అభివృద్ధికి యువత ముందుకు రావాలని గణపురం ఎస్సై మచ్చ సాంబ మూర్తి అన్నారు. ఈనెల 8నుండి 11వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవ గోడ ప్రతులను ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహ రావు పావన రాజ్యలక్ష్మీ దంపతులతో కలిసి వారు ఆవిష్కరి ంచారు. పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, అర్చకులు గంగాధర్‌తో పాటు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన జడ్పీటీసీ

గణపురం, మార్చి 4, (ప్రభాతవార్త) మండలంలోని గాంధీనగర్, మైలారం గ్రామాలలో అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లను గణపురం జడ్పీటీసీ గండ్ర పద్మ-సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, కాల్వ రాంరెడ్డి, మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## శివాలయంలో శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**-పురాతలన ఆలయాన్ని పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి**

రేగొండ, మార్చి 4, (ప్రభాతవార్త)



మండలకేంద్రంలోని గడిపల్లి శివారులో ఉన్న శివాలయంలో శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు చేయాలని మదంల ప్రత్యేకాధికారి సామ్యూల్ అధికారులను ఆదేశించారు. సోమవారం గడిపల్లి శివారులో ఉన్న పురాతన శివాలయాన్ని మండల ప్రత్యేకాధికారి పరిశీలించారు. రాతి కట్టడాలను, పురాతన ఆలయాన్ని రక్షించేందుకు ఉన్నతాధికారులను కోరుతానని అన్నారు. ఈనెల 8న జరిగే మహాశివరాత్రి వేడుకలకు ఆలయాన్ని సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శి గోశాల కుమార్‌కు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ దీపాలను, టెంటును, రోడ్డుకు మరమ్మతులను చేయాలని అన్నారు. ఆలయం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయాలని సూచించారు. ఆయన వెంట కారోబార్ రమేష్, గ్రామస్థులు ఉన్నారు.

# వంద పడకల ఆసుపత్రిలో ఉచిత భోజనం.!

**- ముందుకొచ్చిన జయశంకర్ ఫౌండేషన్**

**- ప్రారంభించిన ఆసుపత్రి సూపరింటెండెంట్**

**- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**



భూపాలపల్లి రూరల్, మార్చి 4 (ప్రభాతవార్త): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో ప్రతీ రోజూ మధ్యాహ్న భోజనం ప్రారంభమైంది. ఎంత మందికైనా ఉచితంగా అందించేందుకు ప్రొ. జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చారు. ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం ఆసుపత్రి ఆవరణలో ఇట్టి కార్యక్రమాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. వివిధ రకాల కూరగాయలతో రుచి కరమైన భోజనం అందించడం పట్ల ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. భూపాలపల్లి జిల్లాలోని 11 మండలాల నుంచి సుదూర ప్రాంతాల పేద ప్రజలు మధ్యాహ్న భోజనం చేసేందుకు ఇన్నాళ్లు అలమటించిపోయేవారు. చుట్టు పక్కల ఎక్కడా కూడా రుచి కరమైన భోజనం లేకపోవడం, ఉన్నా..అంత డబ్బులు పెట్టి చేసేంత స్తోమత లేకపోవడంతో ఆకలితో అల్లాడిపోయేవారు. జయశంకర్ ఫౌండేషన్ తీసుకున్న ఈ ఉచిత భోజనం పంపిణీ పేదలకు ఎంతో ఉపయోగపడనుంది. ప్రతీ రోజూ క్రమం తప్పకుండా మధ్యాహ్న సమయంలో అవసరమున్న వారందరికి భోజన సౌకర్యాన్ని కల్పిస్తామని ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వెల్లడించారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

గణపురం, మార్చి 4, (ప్రభాతవార్త) నేడు గణపురం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు గణపురం తహశీల్దార్ సోమవారం ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్,మార్చి 4,ప్రభాతవార్త

త్వరలో జరుగబోయే పదొవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలని గిరిజన సామాజిక చైతన్య వేధిక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని గాదెరుక్మారెడ్డి పాఠశాలలో సూర్యప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభలో గత నెలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 25సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ వారు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. టాలెంట్ టెస్ట్‌ల ద్వారా విద్యార్థుల్లో భయం తొలగి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదిస్తారన్నారు. విద్యార్థులు మహనీయులు అంబేద్కరన, జ్యోతిబాపులే, సావిత్రిబాయిపూలే లాంటి వారి చరిత్రలను అద్యాయనం చేసి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి, పెరెంట్స్ కమిటీ శంతన్ రామరాజు, డైరెక్టర్ రీనా, ఎస్ఎఫ్ఐ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కెలోతు సాయికుమార్, జిల్లా కన్వీనర్ పట్ల మధు, గంధసిరి జ్యోతిబసు, సింహాద్రి, రాకేష్, వినయ్, చరణ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మహబూబాబాద్ డిపిఆర్‌వోగా రాజేంద్రప్రసాద్

మహబూబాబాద్,మార్చి 4,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిగా రాజేంద్రప్రసాద్ సోమవారం నియామకం అయ్యారు. అంతకు ముందు ఉన్న డిపిఆర్‌వో శ్రీనివాస్ జనగాం జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కొంతమంది జర్నలిస్టులు మాట్లాడుతూ అనేక ఆరోపణలు ఎదుర్కొన్న డిపిఆర్‌వో శ్రీనివాస్ ఎట్టకేలకు బదిలీపై వెళ్లడంతో కొంతమంది జర్నలిస్ట్‌లు హర్షం వ్యక్తం చేశారు. గత డిపిఆర్‌వో కొంతమంది జర్నలిస్టులకు పక్షపాతంగా వ్యవహరిండంతో అతనిపై జర్నలిస్టు సుమన్ పిర్యాదు చేయగా డిప్యూటి డైరెక్టర్ వచ్చి విచారణ చేయగా శ్రీనివాస్‌పై వేటుపడింది.

## వేసవిలో నీటి ఎద్దడిని నివారించాలి

**-మున్సిపల్ వార్షిక బడ్జెట్ 53 కోట్ల, 75లక్షలు**

**-సమావేశంలో పాల్గొన్న అడీషనల్ కలెక్టర్**

నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త




వేసవికాలన్ని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా అడీషనల్ కలెక్టర్ అశ్వినితానాజీవాకడే అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబందించి బడ్జెట్ సమావేశం చైర్మన్ గుంటి రజినికిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణంలో ప్రజలందరికి నీటి వసతి కల్పించుటకు, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పట్టణంలో ఏదైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూపాయలు 53కోట్ల75లక్షలు బడ్జెట్ అంచనాను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో కమీషనర్ శ్రీనివాస్, అధికారులు రాజ్‌కుమార్, డీఈ రవీందర్, ఏఇ శాంతిస్వరూప్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు కృష్ణచైతన్య రాజీనామా

చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త



చెన్నారావుపేట గ్రామానికి చెందిన యువ నాయకుడు, యూత్ మండల ఇంచార్జి అయినటువంటి కంది కృష్ణచైతన్యరెడ్డి భారతీయ రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం పేర్కొన్నారు. కాగా తొలుత సామాజిక స్పృహకలిగి ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ మండల వ్యాప్తంగా ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందారు. అనంతరం కృష్ణచైతన్య నాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కార్యకర్తలకు అండగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి రాజీనామా ప్రకటించడం చర్చంశనీయంగా మారింది. కాగా తన వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇన్ని రోజులు పార్టీలో ఉండగా తనకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రిఫ్రిజి రేటర్ రిపేరింగ్ షాపులో అగ్నిప్రమాదం

ప్రభాతవార్త-బాలసముద్రం:

హన్మకొండలోని నయీంనగర్‌లో రిఫ్రిజిరేటర్ రిపేరిగ్ షాపులో అగ్ని ప్రమాదం షాపులో సర్క్యూట్ కావడంతో మండలు ఎగిసిపడ్డారు. వెంటనే షాప్ యజమాని గమనించి అగ్ని మాపక శాఖ అధికారులను సమాచారం ఇవ్వగా, వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేసిన అగ్నిమాపక సిబ్బంది ప్రమాద సమయంలో షాపు ఎవరు లేనందున ప్రమాదం తప్పింది.

## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

మరిపెడ,మార్చి 4,ప్రభాతవార్త



మహిళా చట్టాలు, హక్కులపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని బక్కరూప్లాతండా అంగన్వాడి కేంద్రం పరిధిలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలకు అన్ని హక్కులు ఉనప్పటికి వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. మహిళలపై వేదింపులు, దాడులు, దౌర్జన్యాలు జరిగితే షీటీంకు పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు హిరాని, కలమ్మ, శివకుమారి, రాధ, ఆశావర్కర్ పద్మ, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై అధికారిపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి 4,ప్రభాతవార్త

జిల్లాలో వసూళ్ల దందాకు పాల్పడుతున్న జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేందర్‌పై చర్యలు తీసుకోవాలని టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు కోరారు. సోమవారం సంబందిత పిర్యాదును గ్రీవెన్స్‌లో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రేషన్ డీలర్ల వద్ద లంచాలు తీసుకుంటున్నట్లు వారు చెబుతున్నారని ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరోపక్క లంచాలు వసూలు చేస్తున్న సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు తప్పిన ప్రమాదం

చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త



పాఠశాల వ్యాను రోడ్డుమీదకు దూసుకెళ్లడంతో పాఠశాల విద్యార్థులకు ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని జల్లి గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం నెలకొంది. స్థానిక కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తిమ్మరాయినిపహాడ్ సెయింట్ థెరిస్సా పాఠశాల వ్యాను విద్యార్థులను తీసుకొని వెళుతుందన్నారు. ఈ క్రమంలో జల్లి గ్రామంలో ఎల్లాయిగూడెం రోడ్డు వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తు రోడ్డు క్రింది నుండి చెరువు వైపు వెళ్లిందన్నారు.

**డ్రైవర్ సమయస్ఫూర్తితో తప్పిన ప్రమాదం....**

కాగా పాఠశాల డ్రైవర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించడం వల్ల ఈ ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు. వ్యాన్‌లోని స్టీరింగ్ రాడ్ ఒక్కసారిగా విరిగిపోయిందన్నారు. దీంతో ఏం చేయాలో తెలియక డ్రైవర్ రోడ్డును దింపి చెరువు మైదాన ప్రాంతాంలోకి మళ్లించాడన్నారు. దీంతో వ్యాన్ బోల్తాపడకుండా ఆగిపోయిందన్నారు. కాగా ఈ ప్రమాదంలో విద్యార్థులంతా సురక్షితంగా ఉండటంతో స్థానికులు తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఊపిరిపీల్చుకుంది.

**-ఆందోళన కలిగిస్తున్న వరుస ఘటనలు....**

కాగా మండలంలో ఇలాంటి ఘటనలు వరుసగా జరగడంతో ప్రజలు ప్రయాణికులు విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పాపయ్యపేటకు వెళ్లే ఆర్టీసి బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటనలు జరిగి ఒక్క రోజు గడవక ముందే పాఠశాల బస్సు ఇలా జరగడం మండలంలో చర్చంశనీయంగా మారిందని చెప్పవచ్చు. అదే నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై ఈ ఘటన జరిగి ఉంటే ప్రమాదాన్ని ఊహించుకోలేక పోతున్నారు. అదృష్టవశాత్తు జల్లి, ఎల్లాయిగూడెం క్రాస్ తిరగగానే జరగడంతో క్షేమంగా ఉన్నామంటున్నారు. కాగా ఇలాంటి ఘటనలు జరుగుతుండటంతో సంబంధిత ఆర్టీఏ అధికారులు, సంస్థ బాధ్యులపై పర్యవేక్షణ చేసి వాటిని పరీక్షించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందంటున్నారు.

## ఉద్యోగాలు సాధించిన యువకుడికి సన్మానం

చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త

మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడిని కాల్‌నాయక్‌తండా వాసులు సోమవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని తండాకు చెందిన బాదావత్ రవిలాల్ ఇటీవలే మూడు గురుకుల ఉద్యోగాలకు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ మేరకు యువకున్ని గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ రజిత వీరన్ననాయక్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు ఉద్యోగాలు సాధించడం ఎంతో గర్వకారణమని తండాకు తగిన గుర్తింపు లభించిందన్నారు. ఇలాంటి వ్యక్తులను విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతిభావంతులైన వారికి తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రవి, యాకుబ్, బెన్ని, కిషన్, రిక్య, విజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో చోరీకి యత్నం

## అర్ధరాత్రి జరిగిన సంఘటన

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త

గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళ ఓ ఇంటి తలుపులు తట్టి ఆ కుటుంబాన్ని భయాందోళనకు గురి చేసిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. ఆ కుటుంబ సభ్యులతో సహా చుట్టు పక్కల వారు అప్రమత్తమై ఇళ్లల్లో నుండి బయటకు వచ్చేసరికే వారు అక్కడి నుండి పారిపోయినట్లు తెలిసింది. పట్టణంలోని గ్రామపంచాయతి కార్యాలయం వెనక వీధిలో గుర్రపు స్వామి అనే వ్యక్తి తన కుటుంబంతోఓ ఇంట్లో అద్దెకుంటున్నాడు. ఈనెల 3న అర్ధరాత్రి దాటిన తర్వాత ముగ్గురు వ్యక్తులు తమ ఇంటికొచ్చి తలుపులు కొట్టి భయాందోళనకు గురిచేసినట్లు స్వామి తెలిపాడు. తమకు మద్యం కావాలి..తలుపులు తీయమంటూ అడిగారని, తాము మద్యం విక్రయించేవారిమి కాదని చెపితే వెళ్లిపోయి మళ్లీ వచ్చారని, మళ్లీ తలుపులు కొట్టి తమను బయటకు రమ్మంటూ పిలిచారని తెలిపారు. అప్పటికే తామంతానిద్రలేచామని, తమ పిల్లలు కిటికిలో నుండి చూస్తే ఎత్తుగా ఉన్న ముగ్గురు వ్యక్తులు ముఖాలకు గుడ్డలు కట్టుకొని, చీరెలు ధరించి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. వెంటనే తాము పోలీస్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడంతో పాటు చుట్టు పక్కల వారికి కూడా ఫోన్ చేసి అప్రమత్తం చేసామని, కొద్ద సేపటి తర్వాత ఇరుగుపొరుగు ఇళ్లవారితో పాటు బయటకొచ్చి చూసే సరికి వారు అప్పటికే వెళ్లిపోయారని తెలిపారు. కొంతమంది ద్విచక్రవాహనాలపై వారిని వెంబడించే ప్రయత్నం చేయగా పాకాలవాగు వైపు వెళ్లిన ఆ వ్యక్తులు ఓ కారులో అక్కడి నుండి వెళ్లిపోయినట్లు గుర్తించారని తెలిపారు. ముఖాలకు గుడ్డలు కట్టుకొని వచ్చిన వ్యక్తులు మద్యం పేరుతో ఇంట్లో చొరబడి చోరీ పాల్పడేందుకు యత్నించి ఉంటారని, ఈ సంఘటనతో తామంతా భయాందోళనకు గురయ్యామని స్వామి తెలిపాడు. కాగా ఈ సంఘటన తమ దృష్టికి రాలేదని, సోమవారం రాత్రికి నిఘా పెడతామని ఎస్ఐ నగేష్ తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో కూడా స్థానికంగా పలు చోరీ సంఘటనలు చోటు చేసుకున్న క్రమంలో పట్టణంలో రాత్రివేళ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## గోదావరిలో మునిగి యువకుడు మృతి

వాజేడు ప్రభాతవార్త:

మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామానికి చెందిన సుంకరి రాజు(19) అనే యువకుడు సోమవారం గోదావరిలో మునిగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పేరూరు ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం అయ్యవారి పేట ఇసుక ర్యాంపులో లారీల బరకాలు కప్పటానికి వెళ్లిన సుంకరి రాజు మధ్యాహ్నం భోజనం చేసి స్నేహితులతో కలిసి గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరిలో గల్లంతు అవ్వగా జాలరుల సహాయం గాలించి మృతదేహాన్ని వెతికి తీసినట్లు ఆయన తెలిపారు. మృతుని తండ్రి నాగేంద్ర బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎన్ఎఫ్‌హెచ్‌సిఎఫ్ ప్రేరణ కార్యక్రమం

కేసముద్రం, మార్చి 4, ప్రభాతవార్త

కేసముద్రం జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఫౌండేషన్ మిషన్ విద్యా విజ్ఞాన్ చారిటీ ప్రోగ్రాంలో భాగంగా దాత వాంకుడోతు రమేష్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలు పంపిణీ చేసారు. ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రమేష్‌తో పాటు ఫౌండేషన్ అంబాసిడర్, అంతర్జాతీయ పర్వతారోహకుడు యశ్వంత్‌లు మాట్లాడుతూ విద్యార్థులు తమకంటూ ఓ గమ్యాన్ని ఎంచుకొని కష్టపడి విద్యను అభ్యసించాలని, తల్లిదండ్రుల మాటలు వింటూ వారి మార్గదర్శనాన్ని పాటించాలని సూచించారు. విద్యార్థులకు విద్యా పరంగా ఏ సహాయం అందించడానికైనా తమ ఫౌండేషన్ సిద్ధంగా ఉంటుందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో కూడా విద్యార్థులు ప్రధాన భూమికనుపోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజు, ఫౌండేషన్ ప్రతినిధులు వినోద్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.



# సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

కేసముద్రం రూరల్, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలోని దనసరి గ్రామంలో కొత్తగా మంజూరైన సిసి రోడ్డు పనులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుగులోతు దస్రునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలను దోచుకున్నారని దానిని గుర్తించిన ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈజీఎస్ నుండి మంజూరైన రూ.10లక్షల విలువగల రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బందారు వెంకన్న, బానోత్ వెంకన్న, బందారు దయాకర్, చింతకుంట్ల యాదగిరి, నర్సి రెడ్డి, కొండ సురేష్, రమేష్, రాజ్‌కుమార్, మోతిలాల్, చందు, తండావాసులు పాల్గొన్నారు.

# వరంగల్ బరిలో బాబుమోహన్

ప్రభాతవార్త, వరంగల్ :

ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబుమోహన్ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరుపున వరంగల్ నుంచి పోటీ చేయనున్నారు. టీడీపీ నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన ఆయన చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం 2014లో టీడీపీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆందోల్ నుంచి విజయం సాధించారు. 2018లో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఇటీవల బీజేపీకి కూడా రాజీనామా చేశారు. సోమవారం ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సమక్షంలో పార్టీలో చేరారు.

# పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్న వీసీ

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :

కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఏడవ రోజు యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు నిర్వహించిన ధర్నానుద్దేశించి కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు తనకు తెలుసునని ప్రభుత్వం అనుమతిస్తే పరిష్కరించడానికి ఎప్పుడూ నేను సిద్ధమని సానుకూలంగా స్పందించారు. యూనివర్సిటీ వైపు నుంచి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నేను పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్ట్‌టైం అధ్యాపకుల అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ ఉపకులపతికి కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈరోజుతో సమ్మెను విరమిస్తున్నామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో పార్ట్‌టైం అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు, డాక్టర్ దేవోజీనాయక్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్‌నాయక్, డా.భాగ్యమ్మ, డా.శేషు, డాక్టర్ ఇ.రమేష్, డాక్టర్ నవీన్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డా.మాధవి, డా.రమాదేవి, డా.నవీన్, డా.సదానందం, డా. నాయిని వినీతరెడ్డి, డా.భిక్షపతి, సరితజ్యోత్స్న, సంజీవ్ హరికుమార్, నవీన్, రవీందర్‌రెడ్డి, శ్రీధర్, సాయిశరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రికి దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి

మిర్యాలగూడ, రూరల్‌మార్చి 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో మహా శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక శివాలయంలో జరిగిన శివాలయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 8న మహా శివరాత్రి సందర్భంగా దేవాలయంలో ఉదయం 4 గం.లనుండి స్వామి వారి పూజా కార్యక్రమాలు మొదలై రాత్రి 11 గం.లకు లింగోద్భవ సమయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తెల్లవారుజామున శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయఈవో కొండారెడ్డి, ధర్మకర్తలు శీలం సైదులు, పెద్దిపుష్ప, చికోళ్ల శ్రీనివాసచారి, బొప్పని రాజు, అఫిషియో మెంబర్ రెంటాల రవిశర్మ తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన విద్యుత్ అందించడంలో లైన్‌మెన్ల పనితీరు స్ఫూర్తిదాయకం

## -విద్యుత్ సిబ్బందికి ఘనంగా ఆత్మీయ సన్మానం

మిర్యాలగూడ, రూరల్‌మార్చి 4 ప్రభాతవార్త

జాతీయ లైన్‌మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మిర్యాలగూడ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పలువురు లైన్‌ఇన్స్‌పెక్టర్లు, లైన్‌మెన్లను లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ, మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌ల ప్రతినిధులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఉపాధ్యక్షులు గంట సంతోష్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించడంలో లైన్‌మెన్‌ల పనితీరు స్ఫూర్తిదాయకమని, వారిని విద్యుత్ శక్తి మాన్‌లుగా కీర్తించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మారం శ్రీనివాస్(లైన్‌ఇన్స్‌పెక్టర్), విద్యుత్ సిబ్బంది సోమాచారి, రామచందర్, శ్రీరాములు, మోతిలాల్, జనార్ధన్, సీతారాములు, నరేందర్‌రెడ్డి, శ్రీధర్, చాంద్‌పాషా, అంజనేయులు, వెంకటేశ్వర్‌రావు, అవుల కృష్ణ, గాలిబ్, సురేందర్‌రెడ్డి, వెంకటరత్నం, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, రూరల్‌మార్చి 4 ప్రభాతవార్త

దామరచర్ల మండలంలోని వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సోమవారం తెల్లవారుజామున అంధ్రాకు అక్రమంగా డిసిఎంలో తరలిస్తున్న 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు. డిసిఎం వాహనంలో ఇరువురు వ్యక్తులు నల్లగొండ సమీప గ్రామాల నుండి సేకరించిన 90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రాప్రదేశ్‌లోని పిడుగురాళ్లకు తరలిస్తుండగా పక్కా సమాచారంతో సరిహద్దు చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలిచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

# అభివృద్ధి చేసి అప్పులపాలయిన...

**ఆత్మహత్యలే శరణ్యం...**
**మాజీ సర్పంచ్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి..**
**-నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవిందర్‌రావు ఆవేదన**



నడికూడ,ప్రభాతవార్త: పరకాల నియోజక వర్గం నడికూడ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయి 2019 ఫిబ్రవరిలో సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశానని గ్రామంలో చేసిన పనులకు సంబందించి 50 లక్షల రూపాయల వరకు బిల్లులు రావాలని మాజీ సర్పంచ్ ఊర రవిందర్ ఆవేదన చెందుతూ మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలైన పల్లెల్లో ఆరోగ్యకరమైన వాతావరణం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.గ్రామాల్లో పారిశుద్య నిర్వహణ,దీని కోసం గ్రామంలో ట్రాక్టర్ కొనుగోలు,మొక్కలు నాటడం,చెట్ల సంరక్షణ కోసం వాటర్ ట్యాంకర్ కొనుగోలు,చెత్త సేకరణ డంపింగ్ యార్డు లాంటి పనులు చేయడం జరిగిందన్నారు.గ్రామంలో స్మశాన వాటిక,ఆహ్లాద వాతావరణం కోసం పల్లె ప్రకృతి వనం,గ్రామ అభివృద్ధి కోసం సీసీ రోడ్లు నిర్మాణాలు,వీది దీపాలు,ప్రధాన కూడళ్లలో ఐమాక్స్ లైట్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదే విదంగా గ్రామంలో అభివృద్దిలో భాగంగా శిదిలావస్తలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని తొలగించి నూతన గ్రామపంచాయతీ భవనం,మహిళల కోసం మహిళా భవనాల నిర్మాణం,ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలకు నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు.అలాగే ప్రభుత్వం నుండి ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు.గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిదులు,మన ఊరి మన బడి,గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేసిన పనులకు సంబందించిన సుమారు 50 లక్షలు ఇప్పటికీ రాలేదని గ్రామాభివృద్ధి కోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.చేసిన పనులకు సంబందించి పెండింగ్ బిల్లుల గురించి శాసన సభలో మాట్లాడే నాయకులు లేరని పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు.ఇలా అయితే ముందు ముందు గ్రామ అభివృద్ధి కోసం పాటు పడే వారు ఉండరని అన్నారు.అప్పులు తెచ్చి పనులు చేసినా చేసిన అప్పులు తిరగి కట్టలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆత్మహత్య శరణ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని ఈ సందర్బంగా నడికూడ మాజీ సర్పంచ్ ప్రభుత్వాన్ని కోరారు.

# నర్సింహసాగర్‌లో రోడ్డు పనులు ప్రారంభం

మంగపేట మార్చి 4, ప్రభాతవార్త, మంగపేట మండలంలోని నర్సింహసాగర్‌లో రాష్ట్ర పంచాయితీ రాజ్, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క చొరవతో రూపాయలు 10లక్షల సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి.మంగపేట మండలంలో మారుమూల గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వ హయాంలో మారు మూల గ్రామాలకు రోడ్ల సౌకర్య ం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నాంది పలికారని మైలా జయరాంరెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు తాతినేని హరిక్రిష్ణ, మండల యూత్ అధ్యక్షులు ముకుకుంట్ల నరేందర్, ఉపాధ్యక్షులు గాదె శ్రావణ్‌కుమార్, మండల సీనియర్ నాయకులులోకు సత్యం, అన్నాల వెంకన్న, కొరం బుచ్చి రాములు, బండి రాములు, దోమల నరేందర్, దోమల పున్నారావు, కోడెం శ్రీకాంత్, బోడ సతీష్, చందా నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా అమ్మడు బంద్ చేయాలి

ఆత్మకూరు.మర్చి ప్రభాతవార్త మండలంలో ఎవరైనా గుడుంబా విక్రయిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సిఐ సంతోష్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గుడుంబా విక్రయాలు జరుపుతున్న వారికి పోలీస్ స్టేషన్లో ఆత్మకూరు సిఐ సంతోష్ కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గుడుంబా అమ్మకాలు పూర్తి బంద్ చేయాలని,లేని ఎడల చట్టరిత్యా చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని,ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.గుడుంబాతో పట్టుబడిన వారిని రిమాండ్‌కు తరలింపుమండలంలోని పెద్దపూర్ గ్రామానికి చెందిన వేల్పుల గణేష్, భుక్యరాము అనే ఇద్దరు వ్యక్తులు గుడుంబా అమ్ముతూ పట్టుబడినట్లు వారిని సోమవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ సంతోష్ తెలిపారు.



# విద్యార్థులకు వాటర్‌బాటిళ్లు పంపిణీ

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త



మండలంలోని భూపతిపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గీసుగొండ మండలం దర్మారం గ్రామానికి చెందిన గంగుల విశ్వేశ్వర్ తన తండ్రి జ్ఞాపకార్థం వాటర్ బాటిల్స్ పంపిణీ చేసారు. ఈమేరకు సోమవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీటిని విద్యార్థులకు అందజేసారు. పాఠశాల హెచ్ఎం బొల్లం గోపి బంధువైన విశ్వేశ్వర్ పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించేందుకు ముందుకొచ్చారు. ఈ వేసవి కాలంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వాటర్ బాటిళ్ల అందజేసిన విశ్వేశ్వర్ దంపతులకు హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు పరామర్శ

గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన కురింద మల్లయ్య, హైస్కూల్ సమీపంలో నివాసముండే తక్కళ్లపల్లి మురళిలు సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను బిఆర్ఎస్‌పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహాలను సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. మృతులకు అదేరోజు బంధు మిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్, టౌన్ అధ్యక్షుడు చీదురు వెంకన్నలతో పాటు ఆ పార్టీ నాయకులు విజయ్, కటార్‌సింగ్, వెంకటేశ్వర్లు, బోడ ఎల్లయ్య, రాములు, వెంకన్న తదితరులు ఉన్నారు.






# కొందరు పార్టీ వీడితేనే పార్టీకి లాభం..

**బీఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిది తిరుపతి**

నడికూడ,ప్రభాతవార్త: కొందరు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఇలాంటి వారు ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ పతనమవుతుందని బీఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిది లింగాల తిరుపతి అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కొందరు స్వలాభం కోసం,పార్టీలో పదవుల కోసం పార్టీలు మారి అధికార పార్టీలోకి మారుతారని వారు నిజమైన నాయకులు కాదని ఇ లాంటి వాళ్లను ప్రజలు చులకనతో చూస్తారని అన్నారు.పార్టీ ఆవి ర్భావం నుండి పార్టీలో ఉంటూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డామని ఒకప్పుడు కొందరు నాయకులు వారి అవసరాల కోసం పార్టీలోకి వచ్చారని వారిని తీసుకోవడమే చేసిన పెద్ద తప్పని ఇపుడు వారు పార్టీ నుండి వెళ్లిపోతుంటే చాలా సంతోషంగా ఉందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.పార్టీ మారే వారితో పార్టీకి ఎలాంటి నష్టం లేదని అలాంటి వారితోనే బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలయిందని వారు పార్టీని వీడితేని పార్టీకి లాభమని అన్నారు.



# బాదితులకు ఆర్థిక సహాయం

**ప్రభుత్వం మహాలక్ష్మీ పథకంలో ఇల్లు ఇవ్వాలి**

మంగపేట మార్చి 4, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని శనిగకుంట గ్రామంలో ఆదివారం అగ్ని ప్రమాదంలో పెద్దల దేవేందర్ ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో తినడానికి తిండి లేక, ఉండటానికి ఇల్లు లేక దేవేందర్ కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న బిజేపీ నాయకులు, బిజేపీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్ ఆధ్వర్యంలో శనిగకుంట దేవేందర్ ఇంటికి వెళ్ళి 25కేజీల బియ్యం కొంత ఆర్థిక సహాయం అందించారు. బాదిత కుటుంబానికి అన్ని విధాలుగా బిజేపీ అండగా ఉంటుందని దైర్యాన్ని చెప్పారు. ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు. దేవేందర్‌ది నిరుపేద కుటుంబం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరి కుటుంబానికి మహాలక్ష్మీ పథకం క్రింద ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మహ్మద్‌పాషా, లింగంపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్య క్షులు చీకట్ల యాకస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి పూర్ణచందర్, గుండారపు ప్రతాప్, గూడ యాదగిరి, గుండు రాజేష్, శంకర్ శ్రీను పాల్గొన్నారు.

# మహిళ మోర్చా అధ్యక్షురాలిగా శ్రీలత

ఆత్మకూరు మర్చి ప్రభాతవార్త ఆత్మకూరు మండల బిజేపీ పార్టీ మహిళ మోర్చా అధ్యక్షురాలిగా వేములపల్లి శ్రీలతను నియమిస్తు సోమవారం ఆత్మకూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం నియమక పత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా తనను మహిళ మోర్చా అధ్యక్షురాలిగా నియమిచడం పట్ల శ్రీలత సంతోషం వ్యక్తం చేశారు. తన మీద నమ్మకంతో మహిళ మోర్చా అధ్యక్షురాలిగా నియమించినందుకు బిజెపి పార్టీ జిల్లా, మండల నాయకులకు శ్రీలత ధాన్యవాదాలు తెలిపారు.



# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ



*ములుగు, మార్చి 4, (ప్రభాతవార్త) :*
పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ అన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 వ తేదీ నుంచి ఏప్రిల్ 2 వ తేదీ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగునున్నాయని, ఈ నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ములుగు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో 3,092 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలు రాయనున్నారని, 200 మంది ఇన్విజిలేటర్ లు, 21 మంది చీఫ్ సూపర్ వైజర్లు, ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు. పరీక్షా కేంద్రాల లోపలికి ఫోన్లు అనుమతి లేదని, పరీక్ష ఇన్విజిలేటర్లు కూడా ఫోన్ ఉపయోగించ కూడదని, పోలీస్ సిబ్బంది పరీక్ష హాల్ లోపలికి అనుమతి లేదని తెలిపారు. పరీక్షలు జరుగుతున్న సమ యంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బంది ఉండే విధంగా చూడాలని, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య, డీఈ నాగేశ్వర్ రావు, డిఎల్‌పిఒ స్వరూప రాణి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



*మహబూబాబాద్,మార్చి4,(ప్రభాతవార్త)*
ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. మహబూబాబాద్ మండలం అమనగల్ గ్రామం బలరాం తండాకు చెందిన ధరావత్ బాలు తన పూర్వీకుల నుండి సంక్రమించిన భూమికి సంబంధించి రెవిన్యూ రికార్డులో తమ పేరు ఉండని ధరణి పోర్టల్ వచ్చిన నాటి నుండి ఈ రోజు వరకు తమ సమస్య పరిష్కారం కాలేదని వెంటనే సమస్యను పరిష్కరించి తమ భూమికి సంబంధించిన పట్టాను ఇప్పించాలని అన్నారు. తొర్రూరు మండలం హచ్చతండా శివారులో డంపింగ్ యార్డు ఉండడంతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వెంటనే డంపింగ్‌యార్డును మార్చాలని కోరారు. గ్రీవెన్స్‌లో మొత్తం 169ధరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి ఆయాశాఖలకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో జెడ్పి సీఈవో రమాదేవి, జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

*మొదటి పేజి తరువాయి :*



సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ప్రజాదర్బార్ వెబ్‌సైట్‌లో జనగామ జిల్లా నుంచి 450దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ మేరకు ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులు సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి పరిష్కారంలో జనగామ జిల్లా ఐదవ స్థానానికి చేరుకునేలా అధికారులందరూ కృషిచేయాలని సూచించారు. రానున్న ఎండాకాలం నేపథ్యంలో సమ్మర్ ఆక్షన్‌ప్లాన్‌లో భాగంగా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతీ ఒక్క అధికారి నిబద్ధతతో పనిచేయాలన్నారు. అలాగే నియమాలను పాటించాలన్నారు. కలెక్టరేట్‌లో పారిశుధ్యం, మొక్కల పెంపకంపై అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి పరిశుభ్రతను పచ్చదనానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండల పరిధిలో ఏ సమస్య తలెత్తినా జిల్లా అధికారులు ఫీల్డ్ విజిట్‌చేసి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా స్కిల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు సంకల్పమని అని పేర్కొన్నారు. వివిధ శాఖలకు సంబంధించి ఉపాధి అవకాశాల వివరాలను నమోదు చేయాలని అన్నారు. వివిధ కోర్సులపై శిక్షణ ఇచ్చి యువత ఉపాధి పొందేవిధంగా వారి అభివృద్ధితో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఉమారాణి, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై

# నిర్లక్ష్యం వహించరాదు

### - జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా 112అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కా రానికి కృషి చేయాల న్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్‌లో లేకుండా నోటీ సులు జారీ చేయా లని సంబంధిత శాఖల అధికారులను ఆదే శించారు. దర ఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు శ్రద్ధతీసుకోవాలని తెలిపారు. ప్రజావాణిలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీవో మొగులప్ప, సీపీఓ ఎస్.కె.ఇస్మాయిల్, డీఈవో కె.రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డీడబ్ల్యుఓ జయంతి, డీపీఓ వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, డీపీవో రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు క్రీడలు ఎంతో దోహదపడుతాయి

## ఉద్యోగులకు మానసికోల్లాసం కలిగిస్తాయి



*ములుగు, మార్చి 4, (ప్రభాతవార్త) :*
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగుల క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4, 5 వ తేదీలలో ములుగు జిల్లా మహిళా ఉద్యోగులందరికీ చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్, షటిల్, టెన్నికాయిట్, అంత్యాక్షరి, టగ్ ఆఫ్ వార్ క్రీడా పోటలు జిల్లాలోని గిరిజన భవన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులందరూ ఈ పోటీలలో పాల్గొనాలని ఉద్యోగులకు విధులతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ స్వర్ణలత లెనినా, జిల్లా మైనార్టీ అధికారి ప్రేమలత, ఆర్డీవో, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇంటింటి సర్వే

### -డియంహెచ్‌వో అంబరీష



*మహబూబాబాద్,మార్చి4,(ప్రభాతవార్త)*
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్స్ పోలియో కార్యక్రమం రెండవ రోజు విజయవంతంగా కొన సాగిందని జిల్లా వైద్యా ధికారి డాక్టర్ అంబరీష అన్నారు. సోమవారం ఇంటింటా సర్వేలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరి గిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కురవి, మల్యాల, కంబాలపల్లి, జమాండ్లపల్లి, మున్సిపాలిటి పరిధిలోని వెంకటేశ్వర బజార్, సోనియాగాంధీ కాలనీ, గౌతమ్‌బుద్దా కాలనీ, హైరిస్ ఏరియాలను సందర్శించి ఐదు సంవత్సరాలలోపు పిల్ల లందరికి పోలియో చుక్కలు వేశామన్నారు. తద్వారా పోలియో రహిత జిల్లాగా మహబూబాబాద్‌ను రూపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్‌రెడ్డి వైద్యులు విరాజిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, హెల్త్ హెడ్యుకేటర్స్ కె.వి రాజు, పురుషోత్తం, ఈఓ రామకృష్ణ పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మకు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
అర్హులైన ప్రతీ ఒక్కరూ జిల్లా లోని కామన్ సర్వీస్ సెంటర్లలో పీఎం విశ్వకర్మ పథకానికి దర ఖాస్తులు చేసు కోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. ఈసంద ర్భంగా కలెక్టరేట్ కార్యాల యంలోని ఎల్‌బీ చాంబ ర్‌లో జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 18ఏళ్ల నిండిన వారు ఈ పథకానికి అర్హులని అన్నారు. ముందుగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని, తరువాతే ఆధార్, రేషన్‌కార్డుతో ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవా లన్నారు. మండలాల్లో బ్యానర్లు ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో ఈ పథకంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈపథకం కింద లక్షరూపాయల రుణాన్ని 18నెలల వాయిదాలతో రూ.5 వడ్డీకి అందిస్తుందన్నారు. అలాగే 2లక్షల రూపాయల రుణాన్ని 30నెలల వాయిదాలతో రూ.5 వడ్డీకి అందిస్తుందని తెలిపారు. అలాగే దరఖాస్తుల స్క్రూటినీ పారదర్శకంగా నిర్వహించి అర్హులకు ఈ పథకం అందేలా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ రమేష్, డీపీవో రంగాచారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.